“జీవితం నేర్పిన పాఠాలు, సామాజిక చలనాన్ని గ్రహించడం; కఠోరమైన విప్లవ యుద్ధంలో ఆటుపోట్లు, ఓటమి, విజయాలను ఎదుర్కొన్న అనుభవం; సిద్ధాంతాన్ని, చరిత్రను లోతుగా అధ్యయనం చేయడం, ఎన్నో కష్టాల మధ్య విప్లవోద్యమానికి నాయకత్వం వహించడం; కేడర్ల విశ్వాసాన్నిపొంది, దీర్ఘదృష్టి, సూక్ష్మదృష్టి కలిగి, జీవితాన్ని పీడిత ప్రజలకు, విప్లవోద్యమానికి అంకితం చేసిన వాళ్ళే నిజమైన విప్లవనాయకులుగా చరిత్రలో ముందుకు వస్తారు. కా. యాప నారాయణ ఆ కోవకు చెందిన యువ నాయకుడు. ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాడు.”



(జూలై 28, 2021న కామ్రేడ్ యాప నారాయణ (హరిభూషణ్, లక్మాదాదు) మరికొందరు విప్లవకారుల సంస్మరణ సభ దృశ్యం)



# ప్రజాయుద్ధ సేనాని, ఉత్తమ ఆర్గనైజర్ కేంద్ర కమిటీ సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ యాపనారాయణ (హరిభూషణ్, లక్మ్మ)కు విప్లవ జోహార్లు !!

అతను అడవి పుత్రుడు - చరిత్ర మోసుకొచ్చిన వారసత్వం
పగిడిద్దరాజు సాహసం - మాక్‌బెత్ వ్యూహం
అడవి కేమోఫ్లైజ్‌లోనే శతృవును టార్గేట్ చేస్తాడు
అతని చూపుడువేలు సైగకు అడవి కదలబారుతుంది
ఆయన పిలుపుకు జనం రణంలో దూకుతుంది
గోదావరికి ఇరువైపులా ఆయన అడుగుజాడలు
ఆయన ఉనికిని గ్రహించిన శతృవు భయంతో డ్రోన్‌లను ఆశ్రయిస్తాడు
వేలాది కమాండో బలగాలతో అడవిని జల్లెడ పడతాడు
అయినా అతను ఎక్కడ కనిపించడు
తెలంగాణలో, దండకారణ్యంలో ఆయన సంచారం
పీడిత ఆదివాసీ రైతాంగ హృదయాలు ఆయన ఆవాసం
ఎన్ని ఎన్‌కౌంటర్లు - ఈ సారి చచ్చాడు అని శతృవు సంబరం
కాని అది క్షణికమే మళ్ళీ ఆయన పుట్టుకొస్తాడు
ఆయన విలుకాడు శతృవుపై ఎక్కుపెట్టిన బాణం
మరి యావత్తు తెలంగాణ సమాజంపై తన ముద్ర ఎలా వేయగలిగాడు?
ఆయన మార్క్సిజం-లెనినిజం-మావోయిజంతో సాయుధుడైనాడు
మానవాళి విముక్తికి అంకితమైనాడు - అందుకే ఆయనకు అపారమైన శక్తి
ఒక సామాన్యుడు మహాశక్తిగా ఎదిగిన సోలోకధ
తెలంగాణ మహావృక్షం నేల రాలింది - అది రాల్చిన విత్తనాలతో
దాని పక్కనే మొక్కలు ఆకాశంవైపు దూసుకుపోతున్నాయి



8. చందామామా కథల్లోని - పౌరానికా వీరుడవన్నా
కమ్యూనిస్టు కథల్లోని - కాకలు తీరిన యోధుడవన్నా
యూనివర్సిటీ విధ్యార్ధులకు - పరిశోధన పత్రం రన్నా
సకల దేశ శ్రామికులకు - ముక్తి పథం గీతమన్నా
- 21వ శతాబ్దంలో రన్నా...ఓ.... హరిభూషనా..!
- మన కాలపు కొంరం భీమురన్నా...ఓ.... హరిభూషనా..!
- సామ్రాజ్యవాద యుగంలోన రన్నా...ఓ.... హరిభూషనా..!
- మన కాలపు చెగువెరరా అన్నా...ఓ.... హరిభూషనా..!
- పచ్చీ పుండైన పుడమి తల్లీ ని రన్నా...ఓ.... హరిభూషనా..!
- మా ప్రాణాలొడ్డి కాపాడుకుంటం రన్నా...ఓ.... హరిభూషనా..!
- మా రక్తంధారపోసైనగాని రన్నా...ఓ.... హరిభూషనా..!
- ఆరోగ్యమైన సమాజాన్నీ దేస్తం...ఓ.... హరిభూషనా..!
- మానవ జాతి మనుగడకోసం రన్నా...ఓ.... హరిభూషనా..!
- నువ్ సూపినా సోషలీజాన్ని గెల్సుకొస్తం...ఓ.... హరిభూషనా..!

****

ఇల్లు ఇల్లుకు సదువుల తల్లిని – తోలూకొచ్చే ప్లాను లేసి
ఏకాలొవ్వులనేకం జేసి – కొంరం భీంల తయారు జేస్తివి
– మా బతుకు ప్రతి మెత్కు పైన రన్నా...ఓ.... హరిభూషనా..!
– నువ్ చెదిరి పోని సంతక మైతివి రన్నా...ఓ.... హరిభూషనా..!
– మా బతుకు వెలుగు తెరలవెనుక రన్నా...ఓ.... హరిభూషనా..!
– నువ్ నాటి నెర్రాజెండల వెలుగులుండే...ఓ.... హరిభూషనా..!

6. కొడిసెల కుంట అడవుల నుండి – బస్తర్ బీన గుండా వరకు
నువ్వు దిరగని పల్లేలేదు – నీ పేరు దెల్వని మనిషే లేదు
ఆటు పోట్ల ఉద్యమాన్ని – ఒడుపుగా నువ్వు నడిపినావు

తెలంగాణ పార్టీ నూతన అనుభవం – భారత విప్లవ కొత్త పాఠం
– 30 ఏళ్ల మహా ప్రస్తానంలో...ఓ.... హరిభూషనా..!
– నీ నిస్వార్థ త్యాగం ముందు రన్నా...ఓ.... హరిభూషనా..!
– గా హిమాలయమే ఒంగీ దండం బెట్టే...ఓ.... హరిభూషనా..!

7. భూగోళం పై ఆక్సిజనంతా – ధ్వంసం చేసే సామ్రాజ్య వాదం
ప్రకృతినంతా వికృతి చేసి – వినాషనాన్ని కొని తెచ్చే
కొవిడ్ కోరలు ప్రపంచాన్ని – మృత్యువయ్యి కథలిస్తుంటే
ప్రజలకు సేవ జెయ్యాలాని – నిద్రాహారాలు మానీ అన్నా
తెలంగాణా పార్టీ కన్నా – సమన్వయ సారాథయ్యే
–నీ ఒంట్లో ఆక్సీజన్ను కొవిడ్ దోసిన గానీ...ఓ.... హరిభూషనా..!
– నీ కంట్లో ఆశల కళలు ఆరలేదే...ఓ.... హరిభూషనా..!
– ఆరోగ్యమైన కొత్త ప్రపంచాన్నీ రన్నా...ఓ.... హరిభూషనా..!
– సోషలిజమని సూపి పోతివి గదనే...ఓ.... హరిభూషనా..!



కామ్రేడ్ యాప నారాయణ (కామ్రేడ్ లక్మ్మదా, హరిభూషణ్) 50 సంవత్సరాల జీవితంలో 30 సంవత్సరాలుగా భారత విప్లవోద్యమంలో అవిరళ కృషి జరుపుతూ, జూన్ 21, 2021న ఉదయం 9 గంటలకు కరోనా మహమ్మారితో పోరాడుతూ తన తుదిశ్వాస వదిలాడు. ఆయన సీ.పీ.ఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ సభ్యుడుగా బాధ్యతలు నిర్వహిస్తూనే, తెలంగాణ పార్టీ కార్యదర్శిగా కూడ పని చేసాడు. తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు విజయవంతంగా ముగించి, తీర్మాణాలు రాస్తున్న క్రమంలో తీవ్ర జ్వరానికి గురైనాడు. అయినప్పటికీ తీర్మాణాలు రాయడం, కామ్రేడ్స్‌కు గైడెన్స్ ఇవ్వడం కొనసాగిస్తూనే ఉన్నాడు. ఆయనకు దీర్ఘకాలంగా ఆస్తమా, బ్రాంకైటీస్, రక్తపోటు వ్యాధులతో ఇబ్బందిపడుతూ ఉన్నాడు. ఆ వ్యాధులకు మందులు వాడుతూనే ఉన్నాడు. కానీ వ్యాధులు నయంకాకపోగా అవి ముదిరాయి. తీవ్రజ్వరం, శ్వాస సమస్య పెరగడంతో, కరోనా కావచ్చునేమో అనే అనుమానంతో స్వాబ్ పరీక్ష చేయించుకోగా కరోనా అని తేలింది. కరోనాకు మందులు వాడుతూ కృత్రిమ ఆక్సిజన్ అందిస్తున్న క్రమంలో శ్వాస సమస్యతోపాటు, గుండెపోటుతో ఆయన అమరత్వం చెందాడు. విప్లవోద్యమంలో క్రియాశీల భూమిక పోషించిన యువ నాయకుడి మరణం దేశవ్యాప్త విప్లవోద్యమానికి, ముఖ్యంగా తెలంగాణ విప్లవోద్యమానికి తీరనిలోటు. ఆయన ఆశయాలను తుదికంటా కొనసాగిద్దామని శపథం చేద్దాం.

## కామ్రేడ్ యాప నారాయణ కుటుంబ నేపథ్యం–చదువు

కామ్రేడ్ యాప నారాయణ మడగూడ గ్రామంలో ఒక ఆదివాసీ కుటుంబంలో రంగయ్య, పున్నమ్మ దంపతులకు పెద్ద కుమారుడిగా జన్మించాడు. ఆయన తదుపరి ఆ దంపతులకు ముగ్గురు మగపిల్లలు, ముగ్గురు ఆడపిల్లలు జన్మించారు. కామ్రేడ్ యాప నారాయణ చిన్ననాటి నుంచి విద్యభ్యాసం చేయడమే కాక, సంతానంలో పెద్దవాడిగా తమ్ముళ్ళనూ, చెల్లెల్లను చదువుకోమని ప్రోత్సాహించి హాస్టళ్ళకు పంపించేవాడు. అలా తమ్ముళ్ళు, చెల్లెల్లు మంచి చదువులే చదువుకోగలిగారు. ఉమ్మడి వరంగల్ జిల్లా (ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా)లో అటవీ ప్రాంతంలో మారుమూల పల్లె అయిన మడగూడెంలో ఎలాంటి రోడ్డు, కరెంట్ సౌకర్యం లేని గ్రామంలో నారాయణ జన్మించినప్పటికీ, ఆ ఆటంకాలన్నీ ఎదుర్కొని పట్టుదలగా విద్యభ్యాసాన్ని కొనసాగించాడు.

కామ్రేడ్ యాప నారాయణ తల్లిదండ్రులు ఆయన్ని ఎంతో ప్రేమగా పెంచారు. వారు పేదరికం అనుభవిస్తున్నప్పటికీ, నారాయణకు విద్యభ్యాసం చేయించారు. తల్లిదండ్రుల, మిత్రుల, టీచర్ల సహకారంతో బీ.ఏ (డిగ్రీ) పూర్తి చేసాడు. ఆనాటికి ఆదివాసుల్లో డిగ్రీలు పూర్తి చేయడమంటే గొప్ప విషయమే. ప్రాథమిక విద్యను మడగూడెంలో, ఇంటర్మీడియట్ నర్సంపేటలో, 1988లో డిగ్రీ (బీఎ)ని, హన్మకొండలోని ఆర్ట్స్ అండ్‌సైన్స్ కళాశాలలో పూర్తి చేశాడు. డిగ్రీ ద్వితీయ సంవత్సరంలో ఉన్నప్పుడు ఎల్ఐసీ ఏజెంటుగా పని చేశాడు. డిగ్రీ పూర్తి చేసిన తర్వాత, కొంత కాలం ఐటిడిఏలో మైనర్ ఇరిగేషన్ విభాగంలో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశాడు. విప్లవ భావాలు కలిగిన కామ్రేడ్ హరిభూషణ్ వర్గ స్నేహితో కూడిన విశాల సేవా దృక్పథంతో పేదలకు ఎన్నో సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాడు.

ఐటిడిఎ ద్వారా ఇండ్లు లేని వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వడం, తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న ప్రజలకు త్రాగు నీటి సౌకర్యం కల్పించడం వంటి పలు ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించే వాడు. కా. హరి భూషణ్ చేసిన ప్రజా సేవను స్థానిక ప్రజలు ఇప్పటికీ మరిచి పోలేదు. తను ప్రజలతో వున్న క్షణాలను వారు ఎప్పటికీ గుర్తు చేస్తూంటారు.

కామ్రేడ్ యాప నారాయణ చాలా చురుకైన వ్యక్తి. ఆయన బొద్దుగా, కండలు తిరిగిన శరీరం కలిగి ఉంటాడు. గుండ్రని ముఖం, చిరుతపులి లాంటి నడక, చురుకైన కళ్ళు, ఒత్తైన జుట్టు కలిగి ఉన్నాడు. చిన్నప్పటి నుంచి కష్టపడే జీవితం, పార్టీలో నిరంతర శ్రమ ద్వారా శరీరంను ఉక్కులాగా మార్చుకున్నాడు. అందుకే ఆయన మిలటరీ రంగంలోనైనా, ఆర్గనైజర్‌గానైనా గట్టి కృషి చేయడానికి ఆయన శరీరం ఎంతగానో సహకరించింది. ఏ విషయాన్నైనా శ్రద్ధగా వినడం, వీలైతే రాసుకోవడం ద్వారా విషయాలను లోతుగా గ్రహించేవాడు. ఈ విధమైన గ్రహణశక్తి వలన పార్టీ పంథా, పాలసీలపట్ల లోతైన అవగాహన కలిగి, వాటి గైడెన్స్‌లో ఎత్తుగడల రూపకల్పన చేసేవాడు. ఎత్తుగడలు అమలు చేయడానికీ, అందుకు కేడర్లను సమాయత్తం చేయడానికి తనకున్న వర్గపోరాట జ్ఞానాన్నీ, సమర్థతలను సంపూర్ణంగా వినియోగించేవాడు.

## కామ్రేడ్ యాప నారాయణ వ్యక్తిత్వం, రాజకీయ ఎదుగుదల

యాప నారాయణకు వినయం స్వంతం. పార్టీ సీనియర్లు, పై కమిటీ మెంబర్లతో ఎంతో వినయంగా ఉండేవాడు. వాళ్ళు చెప్పిన విషయాలను శ్రద్ధగా విని వాటి అమలుకు ఎంతో కృషి చేసేవాడు. క్రింది కేడర్లతో స్నేహపూర్వకంగా ఉండేవాడు. వాళ్ళు ఎదుర్కొనే సమస్యలను త్వరగా గుర్తించి వాటి నుంచి బయటపడటానికి ఎంతో సహాయం చేసేవాడు. వాళ్ళు



– గా...దేవుడే దర్శన మిచ్చిందాని రన్నా...ఓ.... హరిభూషనా..!
– గా...అవ్వా సేతులెత్తి మొక్కెగదనే...ఓ.... హరిభూషనా..!
– కాఖీ ధేగల కనుల కింద రన్నా...ఓ.... హరిభూషనా..!
– నిన్ను సాదుకోని తల్లేలేదు రన్నా...ఓ.... హరిభూషనా..!
– నిన్ను సాదుకోని పల్లేలేదు రన్నా...ఓ.... హరిభూషనా..!

3. ఊల్లకు ఊల్లే సెంట్రీలయ్యి – దళాన్ని గుండెల్లో దాచుకున్నయ్
సెల్లు ఫోను పోరాగాల్లు – శత్రువు మెసేజ్ సెండు జేసే
ఇప్పాపువ్వులేరే అక్కలు – ఇటు అటు కావలి కాసే
దుక్కులు దున్నే రైతులంతా – మొక్కాలోలె మిమ్ముల సాదే
పట్టణాల్లోని ప్రజాలంతా – ప్రజా యుద్ధానికి ఊపిరులైయ్యే
– గీ... వైఫై యుగంలోనే రన్నా...ఓ.... హరిభూషనా..!
– మనిషి మనుసుకు కనక్టయితివి రన్నా...ఓ.... హరిభూషనా..!
– తెలంగాణా పట్టణ పల్లేలనన్నీ...ఓ.... హరిభూషనా..!
– నువ్ మల్లామెల్లగా అల్లూకుంటివి రన్నా...ఓ.... హరిభూషనా..!

4. తెలంగాణా ఉద్యమానికి – ఇంటికి నెట్టాదయ్యినావు
కంపని ఖారానాలోన – కార్మికుల్లో స్లోగానన్నా
జర్మలిస్టులకు జగనన్నె – రాజకీయ సంచలనమై
విద్యార్థి మేధావులకు – రాజాకీయ గురువురన్నా
– అంతా అయిపోయిందనుకుంటే రన్నా...ఓ.... హరిభూషనా..!
– నువ్ ఎర్రా జెండై అంతట పరుసుకున్నవ్...ఓ.... హరిభూషనా..!
– ఐఖ్యసంగటన మంత్రామూదిరన్నా...ఓ.... హరిభూషనా..!
– నువ్ కోట్లమందిని కదిలిస్తివి రన్నా...ఓ.... హరిభూషనా..!
5. ఎర్రా జెండను ఎత్తుకోని – ఊల్లకు వూల్లనే కలియ దిరిగి
వందల వేల ఎకరాల భూమి – పేద ప్రజలకు పంచినావు
దొసేటోని మెదలు వంచి – తునికాకు ఇప్పా రేట్లను పెంచి

# పాట

–చందర్

## ఓ.... హరిభూషనా..!

పల్లవి: ఎర్రా ఎర్రని వందనాలు రన్న ఓ.... హరిభూషనా..!
నీకు విప్లవాల వందానాలు రన్న ఓ.... హరిభూషనా..!
మా తెలుగు నేలన విప్లవ వందనాలే...ఓ.... హరిభూషనా..!
మా తెలంగాణా పల్లే వందనాలే...ఓ.... హరిభూషనా..!

1. పాండవ గుట్టలు పలవరించే–కర్రే గుట్టలు కలవరించే
పాకాల లక్నవరం–వరమై నిన్నే రమ్మాన్నాదే
కాల్లు గడుగుత రమ్మాని–కిన్నెరసాని కబురు పంపే
మడాగూడెం పూట్ల తోగు – సల్లా సల్లాని నీల్లు దెచ్చే
ఇంద్రవతి గోదావరి – నీకోసమే ఆగి సూసే
– గా...వానా మబ్బుల మెరుపువై రన్నా...ఓ.... హరిభూషనా..!
– నువ్ ఒక్కాసారన్న ఒచ్చీ పోరాదే...ఓ.... హరిభూషనా..!
– గా...పుడమి తల్లి మురిసి పోవంగా...ఓ.... హరిభూషనా..!
– నువ్ ఒక్కాసారన్న మెరిసి పోరాదే... ఓ.... హరిభూషనా..!

2. నిన్నా మొన్నటిదొాక రోజు – రాజ్య హింసల నెత్తుటి రోజు
పోలీసు దేగల నిఘల కింద – అడివి పల్లెలు ఒణికిన రోజు
నీ జాడా తెచ్చిన సర్కారోడు – వేల సైన్యాలు దింపిన రోజు
మడాగూడెం కార్లాయి నడుమ – మిమ్ముల చుట్టూముట్టిన రోజు
రెండు రోజులు బువ్వాలేక – జొన్నా సేల్లో దాగిన రోజు
మంచే కాడి అవ్వను జూసి – సిన్నా సిన్నగా నడుసుకుంట
ముసి ముసిగా నవ్వూకుంట – అవ్వానేనొచ్చిన్నాని
సేతులు సాపి బువ్వానంటే...!



ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు మంచి డాక్టర్ల దగ్గరికి పంపించి ట్రీట్‌మెంట్ చేయించేవాడు. కేడర్లకు ఉండే సందేహాలను తీర్చడంతోపాటు, వారు తమ పనుల్లో చొరవగా పాల్గొనడానికి అవసరమైన గైడెన్స్ అందించేవాడు. కొంచెం మెరటుగా ఉండే కేడర్లను సకాలంలో విమర్శించి వారితో విప్లవ పనులు చేయించేవాడు. అలా పార్టీలో విప్లవ కార్యకర్తలను తీర్చిదిద్దడంలో, వారి మన్ననలను పొందడంలో కామ్రేడ్ యాప నారాయణ సఫలీకృతుడైనాడు. ఆయన మొత్తం కుటుంబాన్నీ, చిన్ననాటి స్నేహితులను విప్లవ సానుభూతిపరులుగా మలుచుకున్నాడు. ఆయన సంపూర్ణమైన విప్లవకారుడిగా తయారయ్యేందుకు, ఆయనకున్న వర్గ, సామాజిక నేపథ్యం ఎంతో దోహదపడింది.

ఆయన రాజకీయ, సిద్ధాంత అధ్యయనం మీద కేంద్రీకరించేవాడు. తనకు పని ఒత్తిడి ఉన్నప్పటికీ, తప్పనిసరిగా రోజువారిగా రాజకీయ, సిద్ధాంత అధ్యయనానికి సమయం కేటాయించుకొనేవాడు. అలా రాజకీయ పరిణామాలపై తన అవగాహనను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకుంటూ సిద్ధాంత పునాదులను కూడా పటిష్ట పరుచుకున్నాడు. ఈ అవగాహణతో పార్టీ పంథాను తెలంగాణలో నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించి అమలు చేసేవాడు. తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధిగా జగన్ పేరిట రాజకీయ పరిణామాలపై ఎప్పటికప్పుడు పత్రికా ప్రకటనలు జారీ చేస్తూ ప్రజలకు పార్టీ రాజకీయ అవగాహనను అందించేవాడు. తెలంగాణలో జగన్ పేరు ప్రజలకు చాలా సుపరిచితంగా మారింది. ఎప్పటికప్పుడు మారుతున్న రాజకీయ విషయాల్లో జగన్ ఎలాంటి ప్రకటన చేస్తాడో అని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూసేవారు.

రాజకీయ, సిద్ధాంత విషయాల్లో కేడర్లకు క్లాసులు చెప్పేవాడు. ఆయన చెప్పే క్లాసుల్లో సిద్ధాంతాన్ని నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించి, వారి నిజజీవితంలోని ఉదాహరణలను ఉటంకిస్తూ కేడర్లకు అర్థమయ్యేలా చెప్పేవాడు. దీనితో విద్యార్థుల్లో క్లాసులపట్ల ఆసక్తి కలిగేది.

కామ్రేడ్ హరిభూషణ్ 2000 నుంచి 2005 వరకు సీ.సీ రక్షణ ప్లాటూన్ కమాండర్‌గా పని చేసిన కాలంలో మార్క్సిజం –లెనినిజం–మావోయిజం సిద్ధాంతం, పార్టీ డాక్యుమెంట్లు, పాలసీలపైన ఒక క్రమపద్ధతిలో అధ్యయనం చేసాడు. దీనితో ఆయనకు సిద్ధాంత, రాజకీయ విషయాలపైన మంచి పట్టు ఏర్పడింది. రక్షణ ప్లాటూన్‌లో కమిటి ఎదగడానికి సీసీ కృషితో పాటు కా. హరిభూషణ్ కృషి తోడ్పడింది.

అత్యంత ధైర్యసాహసాలు, చొరవ, పట్టుదల కలిగి పార్టీ ఇచ్చే ఏ కార్యక్రమాన్నైనా విజయవంతం చేసేవాడు. అలా శతృవుకు ఆయనొక భీకర స్వప్నం. విప్లవ జీవితంలో సాహసిక గెరిల్లా కమాండర్‌గా ఎదిగాడు. గెరిల్లాకు ఉండాల్సిన చురుకుదనం, చొరవ, అత్యంత మెలకువలు కామ్రేడ్ యాప నారాయణలో పుష్కలంగా ఉన్నాయి. అందుకే ఆయన అనేక క్రూరమైన ఎన్‌కౌంటర్ దాడుల నుంచి తప్పించుకోగలిగాడు. ప్రభుత్వ బలగాలు ఎన్‌కౌంటర్‌లలో

హరిభూషణ్ మరణించాడని ప్రకటించేవారు. కానీ హరిభూషణ్ ఎన్‌కౌంటర్‌ల నుంచి విజయవంతంగా ప్రాణాలతో బయటపడేవాడు. పోలీసులు హరిభూషణ్‌ను చంపాలని 'ఆపరేషన్ హరిభూషణ్' అని ప్రకటించి దాడులు చేసేవారు. కానీ ఆయన వారి కలలను కల్లలు చేసాడు. ఆయన ఎన్నో ఎన్‌కౌంటర్‌లలో తప్పించుకొని మళ్ళీ శక్తివంతమైన నాయకుడిగా ఎదిగి ప్రభుత్వానికి మరింత గట్టి సవాలు విసిరేవాడు. అందుకే తెలంగాణ ప్రభుత్వం హరిభూషణ్‌ను ప్రధాన టార్గెట్ చేసి, చివరకు ఆయన్ని కోవర్ట్స్ ద్వారగానీ, విషప్రయోగం వలన గాని చంపడానికి కుట్రలు పన్నింది. హరిభూషణ్ తన చాకచక్యంతో వీటిని కూడా ఛేధించేవాడు. ఈ క్రమంలో ఒక కోవర్టును బహిర్గత పరిచి, వాడిని నిర్మూలించాడు.

కామ్రేడ్ యాప నారాయణ శతృవు ఎన్‌కౌంటర్లను ఛేదించడమే కాకుండా తెలంగాణలో, దండకారణ్యంలో పోలీసులపై అనేక దాడులు నిర్వహించి విజయవంతం చేసాడు. అసాధ్యమనుకున్న రెయిడ్స్, ఆంబుష్‌లను సుసాధ్యం చేసాడు. సమయం కోసం వేచి ఉండటంలో ఓపిక, వీలు కాగానే దూకుడుగా దాడులు చేయడంలో దిట్ట. ఈ దాడుల సమయంలో కమాండ్, కంట్రోల్ ద్వారా గెరిల్లాలను సమన్వయం చేసి, దాడిలో అందరూ సాహసంగా పాల్గొనేలా ఆర్డర్స్ యిచ్చేవాడు. దీనితో మిలటరీ రంగంలో కూడా ఆయన అనేక విజయాలు సాధించాడు.

కామ్రేడ్ యాప నారాయణ ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి, రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజాస్వామిక తెలంగాణ ఉద్యమానికి చాలా క్రియాశీలంగా నాయకత్వం అందించాడు. ఉద్యమంలో కదిలిన విద్యార్థులు, కార్మికులు, యువజనులు, జర్నలిస్టులు, ఉద్యోగస్తులతో బలమైన సంబంధాలు ఏర్పర్చుకున్నాడు. ఆ సెక్షన్లను ఉద్యమంలో బలంగా కదిలించాడు. వారితో ప్రజాసంఘాల నిర్మాణాన్ని చేపట్టి బలోపేతం చేసాడు. వారిలో చురుకుగా ఉన్నవారిని పార్టీలోకీ, దళాల్లోకి రిక్రూట్ అయ్యేలా ప్రోత్సహించి, కొంత మందిని రిక్రూట్ చేసాడు. ఈ క్రమంలో కామ్రేడ్ యాప నారాయణకు రాష్ట్రస్థాయిలో ప్రజాఉద్యమాలను నడిపే శక్తి సమకూరింది. తెలంగాణలో ఆదివాసీ ప్రాంతాల్లోని మూల ఆదివాసీ సమస్యలపైన, ముఖ్యంగా జల్, జంగల్, జమీన్, ఇజ్జత్, అధికార్ కోసమూ, 1/70 చట్టాన్ని అమలు చేయాలనీ, 5, 6 షెడ్యూల్‌లను అమలు చేయాలనీ, ఆదివాసులు జరుపుతున్న పోరాటాలకు మార్గదర్శనం చేసాడు. మూల ఆదివాసీ, లంబాడీల మధ్య గల వైరుధ్యాన్ని పరిష్కరించడానికి కృషి చేసాడు. ఈ మొత్తం కృషిలో పార్టీ పాలసీలో భాగంగా పీడితవర్గం మధ్య ఐక్యతను బలోపేతం చేస్తూ, ఆదివాసీలలోని వర్గరీత్యా భూస్వామ్య శక్తులపై పోరాటాన్ని కొనసాగించాడు. ఆదివాసీ ప్రజలను మిలిటెంట్‌గా కదిలించడానికి ఆ ఉద్యమాన్ని నడపడానికి అవసరమైన నిర్మాణాలను ఏర్పర్చడం,



గుండాదూర్ రణభేరైన హరిభూషణ్
పీడిత తాడిత రాజ్యానికై రణం చేసిన హరిభూషణ్
ఆదివాసులకు అప్పుడై పీడిత ప్రజలకు
ప్రియ నేత హరిభూషణ్ కష్టాలను కన్నీలను
విప్లవాల కావడిలా మోస్తు కదిలే పోరులో
కడదాక సాగిన హరిభూషణ్
సామ్రాజ్యవాదులు తమ మనుగడకై
సృష్టించిన కరోనా మహమ్మారితో.....
లాల్‌జెండా రగల్ జెండై
రణ భూమికి రాహదారైనాడు
హరిభూషణ్

**– సురేష్**

భారతదేశం మానవజాతి మనుగడకు
ఉన్నత త్యాగంలో
తరగని గనిగ హరిభూషణ్‌డు
తెలంగాణ ఉద్యమంలో హరిభూషణ్ పాత్ర మహోన్నతమైనది
దేశ విముక్తి కోసం అలుపు ఎరగని పోరాటం చేసిన
సమర యోధుడై అగ్రభాగాన నిలిచాడు హరిభూషణ్
హరిభూషణ్ జీవితం తన పోరాట తన చైతన్యాన్ని
వెల్లడించే ఒక పుస్తకమే
విప్లవానికి పల్లెలను పాటుగా చేసుకొని పట్టణాలను ఆకలింపుచేసుకొని
ఉద్యమానికి ఆయువుపట్టుగా నిలిచిన హరిభూషణ్
ఓ ప్రియమైన హరిభూషణన్నా
నీ లక్ష్యానికి నీ వీరత్వానికి
కట్టుబడి నీవు కలలు గన్న
రాజ్యం నిర్మానానికీ అంకితమై
పోరాడుతాం కామ్రేడ్ హరిభూషణ్

యువరక్తం ఎర్ర సైన్యంలో పోరుకు సయ్యని కదిలింది
నీ అమరత్వం హిమాలయాల కన్నా ఉన్నతమైనది
నీ కలలను తప్పక నిజం చేస్తాం.
నీ కివే పీడిత ప్రజల కన్నీటి జోహార్లు
కామ్రేడ్ లక్మూదాద నీ కివే మా రెడ్ శాల్యూట్స్

**– శ్రీను**

మహబూబ్‌బాద్ జిల్లా గంగారం మండలం మడగూడెం
బిడ్డవు నీవు మడమే తిప్పన్ని కమ్యూనిస్టువి
నీవు పల్లె ప్రజలను కలిసినవు జనం జంగులో
సాగిపోయిన కామ్రేడ్ హరిభూషణ్
దోపిడీ రాజ్యాలు దుర్గాలను కూల్చి ప్రజాసేవ
దళపతి అయ్యాడు హరిభూషణ్
పార్టీని తుదముటించాలనే శత్రువు ఎత్తులను
చిత్తు చేస్తూ ఎత్తులు ఏన్నో వేసిన హరిభూషణ్
కన్న వారిని విడిచి కమ్యూనిజానికై కదన రంగంలో కదిలావు
హరిభూషణ్ దారులన్ని పోరు వీరుల నిలయాలే
హరిభూషణ్ అధ్యయనం పేదవాళ్ల అరాటం
పోరాటం ఒక యుద్ధం హరిభూషణ్
ప్రజా యుద్ధంలో హరిభూషణ్
ఒక ధైర్యం
క్యాడరకు ఆదర్శం హరిభూషణ్
గెరిల్లా యుద్ధ లాంచరు హరిభూషణ్
ప్రజాయుద్ధ తాపంచా హరిభూషణ్
యాక్షన్ టీమ్‌ల పిస్తోలు హరిభూషణ్
కొమురం భీం వారసుడై
అల్లూరి విల్లంబై, భీర్సాముండా తిరుగుబాటై



పటిష్టపరిచే కృషిని బలంగా కొనసాగించాడు. దండకారణ్యాన్ని విముక్తి ప్రాంతంగా అభివృద్ధి చేయాలనే పార్టీ కేంద్ర కర్తవ్యాన్ని అమలుచేయడంలో కా. హరిభూషణ్ చాలా ముందున్నాడు. అందుకు ఆయన దండకారణ్య కమిటీతో మంచి సమన్వయం ఏర్పర్చుకొని, గెరిల్లా చర్యలను ప్లాను చేయడంతో పాటు యుద్ధానికి అవసరమైన పాదార్థిక సహాయం, వైద్యసహాయం, నిర్మాణ మద్దత్తు అందించడానికి తన శాయశక్తుల కృషి చేసేవాడు.

కామ్రేడ్ హరిభూషణ్‌లో నిబిడీకృతమైన నాయకత్వ లక్షణాలను సీసీ గమనించింది. వాటిని వెలికితీసి ఆయనను అభివృద్ధి చేసేందుకు సీ.సీ నిరంతర కృషి చేసింది. ఆయన మిలటరీ రంగంలో ఎదుగుతున్న కామ్రేడ్‌గా గుర్తించి అనేక రెయిడ్స్, ఆంబుష్‌లలో పాల్గొనడానికి అవకాశమిచ్చింది. సెంట్రల్ ఇన్‌స్ట్రక్టర్‌గా బాధ్యతనిచ్చి అందుకు అవసరమైన శిక్షణనిచ్చింది. సిద్ధాంత, రాజకీయ, మిలటరీ అధ్యయనంలో సహకరించింది. కమిటీ నిర్మాణాలు, పనిశైలిపై ఆయనకు మంచి విద్య గరిపింది. ఆయన ఎదుగుదలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ప్రమోషన్ కల్పించింది. వివిధ కాన్ఫరెన్స్‌లలో, ప్లీనాలలో పాల్గొనడానికి అవకాశం కల్పించింది. అలా 2003, 2011లలో జరిగిన దండకారణ్య ప్లీనాలలో పాల్గొన్నాడు. 2007లో జరిగిన ఐక్యతా కాంగ్రెస్‌లో డెలిగేట్‌గా తెలంగాణ నుండి పాల్గొన్నాడు. 2005లో తెలంగాణకు రాష్ట్ర కమిటీ సభ్యుడి స్థాయిలో బదిలీ అయిన తర్వాత తెలంగాణ రాష్ట్ర కమిటీలో మిలటరీ బాధ్యతలతో పాటు ఆర్గనైజేషన్ అవకాశాలు ఇచ్చింది. తెలంగాణలో ఎప్పటికప్పుడు మారుతున్న రాజకీయ పరిస్థితులపై అవగాహన కల్పిస్తూ, ఎత్తుగడలు రూపొందించడంలో సహాయపడింది. పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా ఎదగడానికి, కామ్రేడ్ హరిభూషణ్ పార్టీ, పీ.ఎల్.జీ.ఏ, ఐక్య సంఘటనలో మంచి పట్టు సంపాదించేలా నిరంతరం ఆయనకు సహాయాన్నందిస్తూ వచ్చింది.

ఆయనలో గల నేర్చుకునే పట్టుదలకు, స్వయంకృషి క్రియాశీల నాయకత్వం లక్షణాలకు తోడు సీ.సీ అందించిన సహాయంతో ఆయన 2015లో తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా, 2018లో సీ.సీ సభ్యుడిగా ఎదిగాడు. 2020లో జరిగిన సీసీ సమావేశంలో మొట్టమొదటి సారి పాల్గొన్నాడు. యాదృచ్చికంగా యువ నాయకుడికి అది చివరి సమావేశం కావడం సీసీకి త్వరలో పూడ్చుకోలేని లోటు. ఆ సమావేశంలో తను నాయకత్వం వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర విప్లవోద్యమంపై సమగ్రమైన రిపోర్టును ప్రవేశపెట్టాడు. ఈ రిపోర్టును పరిశీలించిన సీసీ తెలంగాణాలో విప్లవోద్యమం అభివృద్ధి పథంలో ఉందని నిర్ణయించింది.

హరిభూషణ్ ఈ స్థాయికి ఎదగడం చూసి, యావత్ పార్టీతో పాటు పీడిత ఆదివాసీ రైతాంగం ఎంతో గర్వపడ్డారు. ఆదివాసీ నేపథ్యం నుంచి వచ్చి, కార్మికవర్గ పార్టీలో ఒక నిజమైన కార్మికవర్గ నేతగా ఆయన ఎదుగుదల విప్లవోద్యమ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది.

## కామ్రేడ్ యాప నారాయణ విప్లవ ప్రస్థానం

కామ్రేడ్ యాప నారాయణకు జన్మనిచ్చిన గ్రామానికి, దాని చుట్టూ వున్న పల్లెలకు తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న అనుభవంతో పాటు, అక్కడి ప్రజలకు కమ్యూనిస్టు రాజకీయాలతో పరిచయం ఉంది. ఆ తదుపరి ఎంఎల్ గ్రూపుల రూపంలో కమ్యూనిస్టు రాజకీయాల కొనసాగింపు ఆ గ్రామాల్లో వుండడంతో సహజంగానే కా. యాప నారాయణలో కూడా కమ్యూనిస్టు భావజాలం పెరుగుతూ వచ్చింది. కాని ఎంఎల్ గ్రూపులలో తెలంగాణ సాయుధ పోరాటానికి ద్రోహం తలపెట్టిన సీపీఐ వారసత్వ సిద్ధాంత, రాజకీయ మూలాలుతో కూడిన మితవాద, అవకాశవాద విధానాలు వుండడంతో ఆ పార్టీల పట్ల ఆయన పెద్దగా ఆసక్తి కనబర్చలేదు.

దేశంలో 1950 దశకంలోనూ, 1960 ఆరంభంలోనూ సీపీఐ పార్టీ అనుసరించిన రివిజనిజాన్నీ ఆ తదుపరి సిపిఐ(ఎం) నాయకత్వంలో వచ్చిన ఆధునిక రివిజనిజాన్ని వ్యతిరేకిస్తూ నిజమైన మార్క్సిస్టు, లెనినిస్టు విప్లవకారులు అంతర్గత పోరాటం జరిపిన ఫలితంగా భారత పీడిత ప్రజలకు నిజమైన విముక్తి మార్గాన్ని చూపుతూ నగ్జల్బరీ సాయుధ పోరాటం బ్రద్దలైంది.

నక్సల్బరీ, శ్రీకాకుళ ఉద్యమాలు విద్యార్థి, యువజనుల శ్రామికజనంలో విప్లవోత్సాహాన్ని కలుగజేసాయి. 'నక్సల్బరీ ఏకీ రస్తా' అనే నినాదం దేశంలో మారుమోగింది. అయితే ఈ ఉద్యమాల్లో ముందుకొచ్చిన కొన్ని ఒంటెద్దు పోకడలు, తీవ్రనిర్బంధం వలన ఉద్యమం సెట్‌బ్యాక్‌కు గురైంది. ఈ ఉద్యమాల నుంచి పార్టీ సరియైన పాఠాలు తీసుకొని, ప్రజాపంథాను ముందుకు తెచ్చింది. ముఖ్యంగా సాయుధ పోరాటంతోపాటు ప్రజాసంఘాలు, ప్రజా ఉద్యమాలు అవసరమని, ఆంధ్రరాష్ట్ర కమిటీ 'ఆత్మవిమర్శ' రిపోర్టు తయారు చేసి, దాని గైడెన్స్‌లో మన రాష్ట్రంలో ఆ రోజు పార్టీ ప్రజాసంఘాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చింది. దీనితో 70-74 మధ్యకాలంలో పలు విప్లవ సంఘాలు నిర్మాణమైనాయి. ఇందులో ఎమర్జెన్సీ ముందే ఏర్పడిన ఆర్.ఎస్.యు (రాడికల్ స్టూడెంట్స్ యూనియన్) విద్యార్థులను కూడగట్టింది. ఎమర్జెన్సీ తర్వాత పార్టీ గ్రామాల్లో కృషిని ప్రారంభించడంతో 1978లో జగిత్యాల పోరాటం బద్దలైంది. 1980లో భారత కమ్యూనిస్టు పార్టీ (మా.లె), (పీపుల్స్‌వార్) కేంద్ర కమిటీ ఏర్పడింది. పార్టీ నాయకత్వం



## కామ్రేడ్ హరిభూషణ్ స్మృతిలో...

– వర్గేష్

తెలంగాణ భూస్వాముల భూముల్లో ఎర్రజెండాలెత్తినావు
ఇల్లెందు పోరు పల్లెలో ఆరని జ్వాలవైనావు
శ్యాం మహేష్ మురళీల వారసుడువై
పీఎల్‌జీఏ మొదటి ప్లాటూన్ కమాండరైనావు
అమరవీరుల ఆశయసాధనలో కదంతొక్కి
పిడికిలెత్తిన యోధుడవు
నిప్పులు చెరుగుతున్న నిర్భంధానికి కళ్లెంవేయుటకై
కరకగూడెం, ఏటూరునాగారం సరెల్లి, బెల్లంపల్లి స్టేషన్లపై చేసిన
దాడుల్లో శత్రువు గుండెల్లో తూటావై పేలావు.
ఎంఎల్ పార్టీల రివిజనిస్టు రంగు బయటపెట్టి
భూపోరాటాలు నడిపిన ధీరుడవు
ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలను నడిపావు
ప్రజాస్వామిక తెలంగాణకై పోరాడాలన్నావు
దెబ్బతిన్న ఉద్యమాన్ని పునర్నిర్మించే కార్య దీక్షలో
అనేక రంగాల్లో పార్టీని నిర్మించావు
రాష్ట్ర ఉద్యమ అభివృద్ధికై నూతన
ఎత్తుగడలతో పని చేయాలన్నావు
శత్రు ఎత్తులను చిత్తు చేస్తూ
తెలంగాణ పల్లెలన్ని కలియదిరిగావు
మనషి మనిషిలా బతికే సమాజాన్ని నిర్మించాలన్నావు
అనేక అవరోధాలకు తోడుగా సామ్రాజ్యవాదులు
సృష్టించిన కరోనా సోకి తుదిశ్వాస విడిచావు
నీ అమరత్వం పీడిత ప్రజలందర్ని దుఃఖంలో ముంచింది
శ్రమ జీవులంతా పిడికిళ్ళు బిగించారు.
నూతన వ్యవస్థ నిర్మించాలన్న నీ లక్ష్యాన్ని నెరవేర్చుటకై

## కామ్రేడ్ లక్ష్మదాద స్మృతిలో...

**- రామన్న**

కన్న తల్లిదండ్రులను వదిలి
పుట్టిన ఊరిని వదిలి
నూతన సమసమాజం కోసం
కత్తుల వంతెనపై నడుస్తూ
గోదావరి అలలతో సమానంగా పరిగెడుతూ
వర్గ రాజకీయాలతో ఎదుగుతూ
అంచెలంచెలుగా రాష్ట్ర సారథిగా ఎదిగి
పార్టీ, కార్యకర్తల అభిమానాన్ని చూరగొని
తెలంగాణ ప్రభుత్వానికి, కిరాయి సాయుధ
పోలీసులకు ముచ్చెమటలు పట్టిస్తూ
నీవు ప్రేమించిన ప్రజల కోసం
అహర్నిశలు పార్టీ ప్రజల గురించి ఆలోచిస్తూ
నీ శక్తినంత దారపోస్తూ
మనషులను దూరం చేసే కరోనాతో పోరాడుతూ
తోటి కామ్రేడ్స్‌కు ధైర్యం చెపుతూ
నీ కార్య భారాన్ని మాపై మోపుతూ
అలసిన శరీరంతో విశ్రాంతి తీసుకున్నావు
నీవు చూపిన కర్తవ్యాల సాధనకోసం
పోరాడుతూ నీవు నడిచిన
దారిలో నడుస్తాం మేం హరిభూషణా!
ప్రజాపోరు బిడ్డలు ఎప్పటికీ
ప్రజల హృదయాల్లో చిరస్థాయిలుగా
నిలిచిపోతారు



కింద గెరిల్లా జోన్ పర్‌స్పెక్టివ్‌ను రూపొందించి సమగ్రమైన పథకంతో గెరిల్లా దళాల నిర్మాణాన్ని చేపట్టింది. ఒకవైపున విశాల ప్రాంతాలలో ప్రజాసంఘాలు, రైతాంగ, ఇతర పోరాటాలు నిర్మిస్తూనే, మరోవైపు గ్రామీణ ప్రాంతంలో గెరిల్లా దళాల నాయకత్వంలో ప్రజలను కూడగట్టి గెరిల్లా పోరాటాలకు సిద్ధం చేసింది. 1980–88 వరకు సాగిన పోరాటం ప్రభుత్వ తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొంటూనే ఉత్తర తెలంగాణ, దండకారణ్యం ప్రాంతాలు 1988 నాటికీ గెరిల్లాజోన్లుగా రూపుదిద్దుకున్నాయి. ఉత్తర తెలంగాణ, దండకారణ్యాల్లో ఉవ్వెత్తున ఎగిసిన వ్యవసాయ విప్లవం, ఈ గెరిల్లాజోన్ల అభివృద్ధి చెందడానికి దోహదపడింది.

1990లో తాత్కాలిక నిర్బంధ వెసులుబాటులో పార్టీ, ప్రజాసంఘాలు ప్రజలను పెద్దఎత్తున కూడగట్టాయి. ఈ కాలంలో వ్యవసాయ విప్లవం బలంగా పురోగమించింది. దీని ఫలితంగా 1990 మే నెలలో వరంగల్‌లో ఆంధ్రప్రదేశ్ రైతుకూలీసంఘం సభలు 10 లక్షల మంది ప్రజానీకంతో విజయవంతం అయినాయి. ఈ సభను బూర్జువా పత్రికలే 'నభూతో న భవిష్యత్' అని వ్యాఖ్యానించాయి. 80వ దశకం అంతా విప్లవోద్యమం అనేక ఆటంకాలు ఎదుర్కొంటూనే బలంగా పురోగమించింది. వరంగల్ సభలు జరిగిన పిదప తెలంగాణ వ్యాప్తంగా కొత్తతరం విప్లవోద్యమంలోకి రిక్రూట్ అయింది. ఈ తరం 90వ దశకం నుండి విప్లవోద్యమంలో క్రియాశీల పాత్ర వహించింది. ఈ తరం యువకునిగా కా. హరిభూషణ్ విప్లవోద్యమంలోకి ప్రవేశించి ఒక గొప్ప కమ్యూనిస్టు నేతగా, గెరిల్లా యుద్ధనిపుణుడుగా తన జీవితాన్ని మహోన్నతంగా కొనసాగించాడు.

జగిత్యాల జైత్రయాత నుండి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల్లో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు ఉవ్వెత్తున ఎగిసి పడ్డాయి. ఈ ఉద్యమాల స్ఫూర్తితో విద్యార్థుల్లో విప్లవ చైతన్యం వెల్లివిరిసింది. దీనితో వందలాది మంది విద్యార్థులు రాడికల్ విద్యార్థి సంఘంలో చేరి నూతన ప్రజాస్వామిక విప్లవ కార్యక్రమాలను ఆమోదించారు. విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు చేపట్టడమే కాకుండా రైతాంగ ఉద్యమాలకు మద్దతు తెలిపారు. విద్యార్థి ఉద్యమాల నుండి ఎదిగి వచ్చిన చురుకైన విద్యార్థులే రైతాంగ పోరాటాలకు నాయకత్వం వహించారు. దళాల్లో చేరి సాయుధ పోరాటానికి మార్గదర్శకత్వం వహించారు. కామ్రేడ్ యాప నారాయణ కూడా నక్సల్బరీ, శ్రీకాకుళ, జగిత్యాల సాయుధ రైతాంగ పోరాటాల ఉత్తేజంతో విప్లవ రాజకీయాల వైపు అడుగులు వేశాడు. 1989లో రాడికల్ విద్యార్థి సంఘంలో చేరి విద్యార్థుల పోరాటాలలో భాగస్వామ్యం అయ్యాడు. కామ్రేడ్ హరిభూషణ్ రాడికల్ విద్యార్థి సంఘంలో చురుకుగా పని చేస్తున్న కాలంలోనే విప్లవం యడల అంకిత భావం ఏర్పడింది. ఉ



ద్యమంలో భాగం అయినాడు.

1980ల చివరికి తెలంగాణలో శత్రువు బలగాలను ఎదుర్కొంటూ గెరిల్లా జోన్‌ను అభివృద్ధి చేయడానికి ప్రజా సంఘాల, ప్రజల చైతన్యం పెంచి ప్రజా సైన్యాన్ని నిర్మించాల్సిన ప్రధాన కర్తవ్యం పార్టీ ముందు వుండింది. ఈ కర్తవ్యాన్ని సాధించడానికి పార్టీ చాలా మంది విద్యార్థులను, యువజనులను అటవి దళాల్లోకి పంపింది. అందులో కామ్రేడ్ యాప నారాయణ ఒకడు. ఆయన పార్టీ పిలుపు మేరకు పాకాల కొత్తగూడెం ప్రాంతంకు వచ్చి పని చేశాడు.

ఆయన ఆ విధంగా పీ.ఆర్‌గా తన విప్లవ జీవితాన్ని ఆరంభించి కా॥ రాజం కోటి, కా॥ మోరం పల్లి వెంకన్న, కా॥ శ్రీశైలం లతో కలిసి పని చేశాడు. ఇక్కడే ఒక సంవత్సరం 1+1టీంలో కా॥ రాజం కోటితో ఆయన తిరిగాడు. ప్రజలను సంఘటితం చేశాడు. గ్రామాల్లో యువకులను కూడగడుతూ యువజన సంఘాలను నిర్మించాడు. విప్లవోద్యమానికి ఆటంకంగా మారిన మితవాద అవకాశవాదానికి వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేశాడు. భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు చేపట్టాడు. ముఖ్యంగా భూస్వామ్యానికి కొమ్ముకాసే న్యూడెమోక్రసీ పార్టీ విప్లవ వ్యతిరేక విధానాలపై సైద్ధాంతిక పోరాటం చేశాడు. న్యూడెమోక్రసీ పార్టీ వాళ్లు కా.రాజం కోటి, కా. హరిభూషణ్ లను హత్యలు చేయడానికి కుట్రలు పన్నారు. మడగూడెం వెళ్ళిన వీరిని పథకం ప్రకారం దాడి చేసి కా॥ రాజం కోటిని పట్టుకొని మాయం చేశారు. కా॥ యాప నారాయణ అక్కడి నుండి తప్పించుకొని బయట పడ్డాడు. ఆ తరువాత కా॥ శ్రీశైలంను కూడా పట్టుకొని హత్య చేశారు. మోరంపల్లి వెంకన్న పోలీసుల దాడిలో అమరుడయ్యాడు. ఈ కామ్రేడ్స్ యొక్క అమరత్వపు స్ఫూర్తి తనలో మరింత పట్టుదల పెరిగింది.

1991లో దళంలో చేరి ఒక సంవత్సరం పాటు నెక్కొండ దళంలో పని చేసి, ఆతరువాత పాండవ దళానికి మారాడు. అప్పటి నుండి 1998 చివరి వరకు అక్కడే పని చేశాడు. కమాండర్‌గా ఆర్గనైజర్‌గా, డివిజన్ కమిటీ మెంబర్‌గా ఎదిగి, సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించాడు.



మనం ఈ సంఘటనల ద్వారా అర్థం చేసుకోవచ్చు
రివిజనిస్టుల దాడికి ప్రతిఘటనను
హరిభూషణ్ సమర్థవంతంగా ప్రజల్ని అర్గనైజ్ చేయడం
1990 దశకం ప్రారంభంలో
తన విప్లవ జీవిత ప్రస్థానాన్ని ప్రారంభించాడు
ఆ జిల్లాలో అనేక మంది యువతీ యువకులను ప్రభావితం
చేసాడు తన లాంటి కార్యకర్తలకు ఎంతో
వెన్నుదన్నుగా ఉన్నాడు
పల్లె పట్టణ ప్రాంతాలలో వున్న ప్రజల్లో చైతన్యం నింపాడు
వారిని పార్టీ నిర్మాణం వైపు అడుగులు వేయించాడు
మణుగూర్ బయ్యారం ఏరియాల్లో
ఉద్యమాన్ని విస్తరించాడు
తన విప్లవ జీవితంలో ఎప్పుడు పార్టీ ప్రజలకి అంకితమై
పని చేసేవాడు తన విప్లవ కృషి విలువ కట్టలేనిది
తను ఉద్యమం నిర్మాణంలో తనలాంటి కార్యకర్తలను ఎందరినో
తయారు చేసుకోవాలనే తపన తనలో కనబడుతుండేది
పార్టీ అప్పగించిన కత్తిమీద సాములాంటి బాధ్యతలను
నిర్భయంగా చాకచక్యంగా నిర్వహించాడు అందుకే
పార్టీకి తలలో నాలుకయ్యాడు హరిభూషణ్
ఎర్ర రాజ్యాధికారాన్ని స్థాపించి ప్రజలకే సర్వాధికారాలు
అనే నినాదంతో నిజమైన ప్రత్యామ్నాయ
ప్రజా అభివృద్ధి నమూనాను అమలు చేసి, భూస్వామ్య
నిరంకుశ దళారీ పెట్టుబడిదారీ సామ్రాజ్యవాద
శక్తులను మట్టి కరిపించాలని
ప్రజల రాజ్యాధికారాన్ని రక్షించాలని
నిర్మించాలని ఆ లక్ష్మదాద లక్ష్యం
సామ్రాజ్యవాదులు సృష్టించిన
కరోనా అనే విష సర్పం కాటేసింది
తన లక్ష్యాన్ని ఆపేసింది

ప్రకృతి పోరు బిడ్డలను తన ఒడిలోన
సమరులను లాలిస్తుంది
అమరులను పాలిస్తుంది
అరుణతారలకు
విప్లవ జోహార్లర్పిస్తుంది

## గెరిల్లాల జ్ఞాపకాలు

**– శంకర్**

విప్లవోద్యంలో
అంతా తానే అయి అంతటా తానే అయి పని చేసే
విప్లవ యోధా హరిభూషణ్
క్యాడర్‌తో కలిసిపోయిన తీరు వారిపై చూపించిన
మమతానూరాగాలకు
తమ వ్యక్తిగత
ఉద్యమ సమస్యలు చెప్పుకొని ఓదార్పు పొందడం కోసం
సలహాలు, సహాయం కోసం దళ సభ్యులు ప్రజలు రావడం అదే నిదర్శనం
తను నడిచిన దారి
భారత విప్లవోద్యమంలో అంతర్భాగం
జగిత్యాల ఇంద్రవెల్లి బాటలో తను ఆ వెలుగులకు
తోడయ్యాడు
నర్సంపేట నెక్కొండ
పాండవ దళాలు
బలపడడానికి పార్టీ తపన పడుతున్న కాలంలో
ఆసరా అందించిన నాయకులల్లో లక్కు ఒకరు
పాండవ దళంలో ఆ రోజుల్లో
గొప్ప ప్రభావాన్ని చూపించింది.
అక్కడ హరిభూషణ్‌కి అక్కడి ప్రజలకు గాఢమైన అనుబంధాన్ని



1992 నాటికే కమాండర్‌గా, ఆర్గనైజర్‌గా పాండవ దళం పేరుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృత ప్రాంతంలో ప్రజలను కలిశాడు. కా.హరిభూషణ్ పని చేసిన ఇల్లెందు, బయ్యారం, నర్సంపేట, పాకాల కొత్తగూడెం, గుండాల ప్రాంతాలలో న్యూడెమోక్రసీ పార్టీ గ్రామ పెత్తందార్ల, వడ్డీ వ్యాపారుల, భూస్వాముల పునాదులపై ఆధారపడి నిర్మాణమై వుండింది. ప్రజలను కంట్రోల్ చేస్తూ, వీరు బలహీనంగా వున్న వద్ద రాజ్యంతో చేతులు కలిపి తమ ఆధిపత్యాన్ని కాపాడుకుంటారు. వీరి ఆచరణంతా విప్లవాభివృద్ధికి ఆటంకంగా ఉండేది. గెట్టు సిద్ధాంతాలతో ఇలా వర్గసంకర రాజకీయాలతో పాతుక పోయిన న్యూడెమోక్రసీ కోటలను హరిభూషణ్ బద్దలు కొట్టి అక్కడ విప్లవకర ప్రజా పునాది ఏర్పర్చాడు.

ఆ సమయంలో న్యూడెమోక్రసీ పార్టీ మన పార్టీపై సాయుధ ఘర్షణలకు దిగారు. ప్రజలపై భౌతిక దాడులకు దిగారు. క్రమంగా విప్లవ కారులను హత్యలు చేసి మాయం చేసే వరకు దిగజారారు. వీరి వర్గసంకర మితవాద రాజకీయాలతో కా. హరిభూషణ్ పోరాడుతూనే వారితో సమస్యల ప్రాతిపధికన ఐక్యత కోసం కృషి చేశాడు. వివిధ రకాల ఎంఎల్ గ్రూపుల్లో ప్రధానంగా న్యూడెమోక్రసీ విప్లవ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ సైద్ధాంతిక పోరాటం చేశాడు. ఆచరణలో నూడెమోక్రసీతో వస్తున్న సమస్యలను పరిష్కరించడానికి ఎంతో ఓపికతో సామరస్య పూర్వకంగా ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా నడిపించాడు.

కామ్రేడ్ హరిభూషణ్ తన విప్లవ ప్రస్థానంలో పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతూ అత్యున్నత బాధ్యతలు చేపట్టాడు. 1992లో దళ కమాండర్‌గా, ఆర్గనైజర్‌గా, 1996లో ఖమ్మం జిల్లా కమిటీ మెంబర్‌గా బాధ్యతలు చేపట్టాడు. 1998 నవంబర్‌లో ఉత్తర తెలంగాణ మొదటి ప్లాటూన్ బాధ్యతలు తీసుకొన్నాడు. 2000 సం॥రంలో కేంద్ర కమిటీ ప్రొటక్షన్ ప్లాటూన్‌కు బదిలీ అయి 2005 వరకు కొనసాగాడు. కొద్ది కాలం సెంట్రల్ ఇన్‌స్ట్రక్టర్‌గా కూడా పని చేశాడు. 2005లో స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడుగా సీసీ ప్రమోషన్ ఇచ్చి ఉత్తర తెలంగాణ ఎస్‌జడ్‌సీఎంగా బదిలీ చేసింది. 2015 ప్లీనంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా, 2018 నవంబర్‌లో కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు.

1995లో జరిగిన మొట్టమొదటి ఉత్తర తెలంగాణ స్పెషల్ జోన్ కాన్ఫరెన్స్‌లో ప్రతినిధిగా పాల్గొన్నాడు. 2007లో జరిగిన 2వ కాన్ఫరెన్స్‌లోనూ, 2011 ప్లీనంలో, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం జరిగిన 2015, 2019 వరుస ప్లీనాలకు ప్రాతినిధ్యంతో పాటు నేతృత్వం వహించి రాజకీయ, నిర్మాణ సమీక్షలను సుసంపన్నం చేయడంలో క్రియాశీల భూమిక పోషించాడు.

2007 జనవరిలో జరిగిన ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెసుకు ఉత్తర తెలంగాణ నుండి హాజరైన ముగ్గురు డెలిగెట్స్‌లో కా. హరిభూషణ్ ఒకడుగా హాజరు అయ్యాడు. ఈ ఐక్యతా కాంగ్రేసులో చురుకుగా పాల్గొని అక్కడ తీసుకొన్న కీలకమైన నిర్ణయాలన్నింటిలో తన వంతు భాగస్వామ్యాన్ని అందించాడు. ఆ తదుపరి అక్కడ రూపొందించుకొన్న కేంద్ర, ప్రధాన కర్తవ్యాలనూ ఎత్తుగడలను తెలంగాణలో సృజనాత్మకంగా అన్వయించడమే కాకుండా ప్రతిభ వంతంగా అమలు పరిచాడు. ఫలితంగా తెలంగాణలో విప్లవోద్యమం కొద్ది మేరకు అభివృద్ధిని సాధించింది.

1956 నవంబర్‌న ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రజల మనోభావాలతో సంబంధం లేకుండా తెలంగాణను బలవంతంగా చేర్చుకోవడంతో పాటు తెలంగాణపై కోస్తా పెట్టుబడిదారుల దోపిడీ దశాబ్దాలుగా కొనసాగటం మూలాన వివక్ష, దోపిడి, ఆత్మగౌరవం, స్వపరిపాలన అనే అంశాల చుట్టు రాజకీయంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర డిమాండ్ ముందుకు వచ్చింది. మొదట ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు డిమాండ్‌తో 1969లో ఉద్యమరూపం తీసుకుంది. ఆ సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్బంధంతో పాటు చెన్నారెడ్డి విద్రోహంతో ఉద్యమం తాత్కాలికంగా ఆగిపోయింది. 1996లో వరంగల్ డిక్లరేషన్ ద్వారా ఉద్యమం మలివిడత ముందుకొచ్చింది. 2009 డిసెంబర్ నాటికి ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది. ఈ చారిత్రక నేపథ్యాన్ని విప్లవోద్యమానికి అనుకూలంగా మల్చడంలో కా.హరిభూషణ్ కృషి ఎంతో వుంది.

పార్టీ, ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణ కార్యక్రమాన్ని రూపొందించుకొని ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లింది. దీనితో 2009లో ఉద్యమం మలుపు తిరిగి పెద్ద వెల్లువ వచ్చింది. ఈ వెల్లువ దేశవ్యాప్తంగా ప్రభావాన్ని వేసింది. ఈ ఉద్యమాలు ఉస్మానియా యూనివర్శిటి కేంద్రంగా నడిచాయి. తెలంగాణలోని పది జిల్లాలలో గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎక్కడికక్కడ జేఏసిలుగా ఏర్పడి ఆందోళనలు చేపట్టారు. విద్యార్థులు, మేధావులు, కవులు, కళాకారులు, రచయితలు, లాయర్లు, డాక్టర్లు, కార్మికులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ముఖ్యంగా మహిళలు పెద్ద యెత్తున కదిలారు. ఇంతటి మిలిటెంట్ ప్రజా వెల్లువను సృష్టించి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటులో కా. హరిభూషణ్ ప్రముఖ పాత్ర పోషించాడు.

తెలంగాణలో విప్లవోద్యమం సెట్ బ్యాక్‌కు గురి అయిన తరువాత మళ్ళీ భూస్వాముల, దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల, సామ్రాజ్యవాద వాదుల దోపిడి మరింత తీవ్రమైంది. దీనితో వైరుధ్యాలు పదునెక్కుతున్నాయి. వేలాది మంది నిర్వాసితులను చేస్తున్న పోలవరం



రాయటం చదవటం నేర్పి
విప్లవ సిద్ధాంతాన్ని బోధించి
దోపిడి పీడన వ్యవస్థను కూల్చడం
నేర్పిన బోధకులు ఒరిగిపోతుంటే
పేగు బంధం పోరు బంధంమై
కంట నీరై పొరలి ప్రవాహమైతుంది
రక్త బంధం వర్గ బంధమై
ఆశయ జెండాలను ఎగరేయమంటుంది
రాజ్యహింసలో రాలి పోయిన
అమరులారా లాల్ సలాంలు
కరోనా కరోనాకాటుకు కనుమూసిన
సమరులారా విప్లవ జోహార్లు
ఎర్ర మల్లెలను ఏరుకుంటాము
పోరు మల్లెల మాలలను కట్టుకుంటాము
మీ రూపాల స్థూపాలను మీ ఆశయ నావను
అలంకరించుకుంటాము
సదా మిమ్ముల స్మరించుకుంటాము
వేసవి చెట్ల ఆకులను రాల్చి
అడవినే అంతం చేశానని కలలు కంటుంది
చెట్లు చిగురించడం అడవి పచ్చబడటం
పూలు వికశించడం ప్రకృతి ప్రక్రియ
అడ్డుకోవడం ఎవరి తరం
రాజ్యం ఎన్ని వికృత అకృత్యాలకు
పాల్పడ్డా

గుండెను చీల్చుతూ

బ్రతుకంతటినీ కన్నీటి బిందువునుచేస్తుంది

దుఃఖం బయటికిరాదు

మనసులో ఉండదు

గొంతులో గూడుకట్టుకొనొ

ప్రాణం విలవిలలాడుతుంది

భరించలేని ఆవేదన

మేనంతటినీ దహించివేస్తుంది

కలలు రాలుతున్న కాలంలొ బ్రతుకుతున్నాం

అందరి కన్నీళ్ళు తుడవవలసిన అడవి

దుఖంలొ మునిగిపొవడం చూస్తున్నాం

త్యాగమని అన్నా అమరత్వమని అన్నా

మనిషి రూపం లేకుండపోవడాన్ని తట్టుకోవడం ఎట్ల

గ్యాపకాలలొ మిగిలె మనిషిని

ఆచరణలొ బ్రతికించుకోవడం తప్ప

ఎవరి కన్నీళ్లకైన ఉపశమనమంటూ ఉంటుందా!?

**-విష్ణువర్ధన్ రెడ్డి వేముల**

ఎర్ర మల్లెలను ఏరుకుంటాము

అడవికే అందమైన

ఎర్ర మల్లెలు మోదుగు పూలు రాలిపోతుంటే గుండెలవిసిపోతున్నాయి

ఆదివాసులకు ఆయుధం ఎక్కుపెట్టి

దోపిడి గుండెపై గురిపెట్టి కాల్చడం

నేర్పిన గురువులు రాలిపోతుంటే

పలక బలపం చేతులో పెట్టి



డ్యాం ప్రాజెక్టు, మేడిగడ్డ, అన్నారం, కంతనపల్లి, మల్లన్న సాగర్ వంటి పలు భారీ నీటి ప్రాజెక్టులకు, ఓపెన్ కాస్టులకు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కవ్వాల్ టైగర్ జోన్, విద్యుత్ ప్లాంట్స్, మామిడి గుండాలలో డోలమైట్, గ్రానైట్ తవ్వకాలు, మహబూబ్‌నగర్ జిల్లాలో యురేనియం తవ్వకాలకు, బయ్యారం ఉక్కు పరిశ్రమకు వ్యతిరేకంగా జరిగిన అనేక మిలిటెంట్ పోరాటాలకు కా. హరిభూషణ్ నాయకత్వం వహించి వేలాది మంది ప్రజలను కదిలించాడు. దీనితో మన పార్టీ ఒక రాజకీయ శక్తిగా మరింత ఎదిగింది. విప్లవోద్యమానికి వస్తుగత పరిస్థితులు అనుకూలించడంతో ఈ మిలిటెంట్ పోరాటాల నుండి నూతన శక్తులు రావడం ప్రారంభం అయ్యి, పార్టీ యాక్టివిస్టులుగా, సానుభూతి పరులుగా ముందుకొచ్చి ప్రజా యుద్ధంలో భాగస్వామ్యం అయ్యారు.

## సాహసిక మిలటరీ కమాండర్ కామ్రేడ్ హరిభూషణ్ కృషి

ఉత్తర తెలంగాణను విముక్తి ప్రాంతంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయడానికి ప్రత్యేక సైనిక నిర్మాణాలు అభివృద్ధి చేయాలనే పార్టీ నిర్ణయం మేరకు అక్కడ 1996లో మొదటి ప్లాటూన్ నిర్మించింది. 1998లో మరొక్క ప్లాటూన్‌తో పాటు ఎస్‌జీఎస్‌ల నిర్మాణాలు జరిగాయి. మొదటి ప్లాటూన్‌కు వున్న కమాండర్ ఉద్యమ అవసరాల రీత్యా బదిలీ కావడంతో ఆ స్థానంలో 1998 నవంబర్‌లో మొదటి ప్లాటూన్ కమాండర్‌గా కామ్రేడ్ హరిభూషణ్ బాధ్యత చేపట్టాడు. ఆ నాటి నుండి అనేక సైనిక చర్యల్లో పాల్గొని, వాటికి నాయకత్వం వహిస్తూ మిలటరీ రంగాన్ని అభివృద్ధి పరచడంలో విశేష కృషి చేశాడు.

ఈ కాలంలో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రం టీడీపి అధికారంలో వుండి సంయుక్తంగా దాడిని కొనసాగించాయి. 1985, 1991లలో వచ్చిన రెండు నిర్బంధ క్యాంపెయిన్‌లు పార్టీ, ప్రజలు చేసిన వీరోచిత పోరాటం ద్వారా ఓడించబడ్డాయి. 1996 మధ్య నుండి శత్రువు ఎల్‌ఐసి దాడిని నిర్దిష్టంగా అమలోకి తీసుకొచ్చారు. ఈ చుట్టివేత–నిర్మూలనా దాడిని ఓడించి గెరిల్లా జోన్‌ను పటిష్ట పరిచే లక్ష్యంతో ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా 1996 నుండి అనేక ఆంబుష్‌లు, రైయిడ్స్‌లలో పార్టీ సైనిక విజయాలు సాధించింది. శత్రువు డిమోర్‌లైజ్‌కు గురయ్యాడు. వాడి దాడి దూకుడును ఒక మేరకు ఆపగలిగాయి. ఈ నేపథ్యంలో కా॥ హరిభూషణ్ నాయకత్వం వహించిన ఘటనలు కూడా శత్రువు నిర్బంధంను తిప్పికొట్టడంలో చాలా ప్రభావితం చేశాయి అనడంలో అతిశయోక్తి లేదు.

1997 జనవరిలో ఖమ్మం జిల్లా కరకగూడెం పోలీసు స్టేషన్‌పై రైయిడ్ చేయడం జరిగింది.

ఇందులో 16 మంది పోలీసులు ఖతం అయ్యారు మన గెరిల్లా యోధులు తుపాకులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో కామ్రేడ్ హరిభూషణ్ స్టాప్ పార్టీకి కమాండర్‌గా బాధ్యత వహించారు. ఈ దాడి విజయవంతమై శత్రువు మోరెల్‌ను దెబ్బతీసింది. మన పీఎల్‌జీఏ 1999లో బెల్లంపల్లి వద్ద ఆర్‌పీఎఫ్ పోలీసు స్టేషన్‌పై దాడి చేయడం జరిగింది. ఈ దాడిలో పోలీసులను గాయపర్చి, 303 రైఫిల్స్ 3, 2 రివాల్వర్లను తీసుకొచ్చారు. ఈ దాడికి కా॥ హరిభూషణ్ కమాండర్‌గా వ్యవహరించారు.

2000లో మహారాష్ట్రలోని ఆసరెల్లి పోలీస్ స్టేషన్‌పై రైయిడ్ చేసి కొద్ది మంది పోలీసులను గాయపరిచి లొంగదీసుకొని 20 ఎస్ఎల్ఆర్‌లు, 303 రైఫిల్స్ 5, ఒక రివాల్వర్‌ను పీఎల్‌జీఏ స్వాధీనం చేసుకుంది. ఈ ఘటనలో కా॥ యాపనారాయణ కమాండర్‌గా వుండి కీలక రోల్ పోషించారు. ఈ దాడికి ముందు తనే స్వయంగా గ్రామస్తుల సహాయంతో పోలీస్ స్టేషన్ లోపలికి వెళ్ళి పోలీసులతో పరిచయం ఏర్పర్చుకొని రెక్కిని పక్కగా నిర్వహించి పథకం రూపొందించాడు. నది దాటి వెళ్ళి పథకాన్ని సఫలం చేయడానికి కావల్సిన అన్ని ఏర్పాట్లు చేశాడు. పీఎల్‌జీఏ బలగాలకు పథకాన్ని క్షుణంగా వివరించి వారి బాధ్యతలను గుర్తు చేస్తూ బలగాలను ఉత్సాహ పరిచాడు. అదే ఉత్సాహంతో ఆసరెల్లి పోలీసు స్టేషన్‌పై పీఎల్‌జీఏ విరుచకపడింది. ఫలితంగా విజయం సాధించింది. ఈ ఘటనను విజయవంతం చేయడంలో కా॥ హరిభూషణ్ కృషి అమోఘమైనది.

1998లో కేంద్ర హోం మంత్రి నాయకత్వంలో జాయింట్ కోఆర్డినేషన్ కమిటీ (జెసిసి) ఏర్పరిచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్తర తెలంగాణా విప్లవోద్యమంపై నిర్బంధాన్ని ఉదృతం చేశాయి. 2000 సం॥రంలో జాయింట్ ఆపరేషనల్ కమాండ్ (జేఓసీ)ని ఏర్పర్చుకున్నాయి. ఈ కాలంలో శత్రువు చేపట్టిన ఫోర్టిఫికేషన్ సర్‌ప్రైజ్ అటాక్, చుట్టువేత నిర్మూలనా, అణిచివేత దాడులు మన దళాలను నష్టపరుస్తూ వచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక గ్రేహౌండ్ దళాలు మన పార్టీ గెరిల్లా దళాలపై ఆకస్మిక దాడి చేసి నష్టపరుస్తూ వచ్చాయి. ఈ దళాలను ఎదుర్కోవడమే విప్లవోద్యమ తక్షణ కర్తవ్యంగా మారింది.

కా. హరిభూషణ్ ఉత్తర తెలంగాణలో 2005 నుండి 2015వరకు రాష్ట్ర మిలటరీ వ్యవహారాల ఇన్‌చార్జిగా బాధ్యతల్లో ఉన్నాడు. ఈ కాలంలో గెరిల్లా యుద్ధ అభివృద్ధి కోసం తీవ్రమైన కృషి చేశాడు.



**- నాగేశ్వర్**

వాళ్ళు
వాళ్ళ అమరత్వంలోంచి
అడవి చిగురిస్తున్నట్లుగానే ఉంటుంది.
వాళ్ళ చిరునవ్వుల్లోంచి
అడవిపూలు వికసిస్తున్నట్లుగానే ఉంటుంది.
వాళ్ళ ఆత్మవిశ్వాసపు దారుల్లో
జనతన రాజ్యం నిర్మాణమవుతున్నట్లుగానే ఉంటుంది.
వాళ్ళు
అడవిలా విస్తరించిన చోట,
నదిలా ప్రవహించిన చోట,
పర్వతశిఖర త్యాగమైన చోట,
అడవి ఆకాశం మీద
వెన్నెల దీపాల్లా కండ్లు తెరిచినచోట,
అంతా ఎడారిఉత్త మట్టిదిబ్బని ఎలా ప్రకటించేది?
తొలకరి చినుకులకు పులకరించే
ప్రకృతి వనమని ప్రకటించక తప్పదు

**- వెంకట్ నాగిళ్ళ**

మనిషి రూపం లేకుండపోవడాన్ని తట్టుకోవడం ఎట్ల
ఊహించనిరీతిలా వచ్చే
ఒక ప్రకటనో
మనసు పొరలపై తేలియాడే
అమరుని రూపమో
శరాఘాతంలా వచ్చి

ఉరుములై

మమ్మల్ని

ఉత్తేజితుల్ని

చెయ్యండి

అవునూ

ఆకాశపు

అబూజ్మడ్

చేరారా...!?

**-వీ. సంతోష్**

వాళ్లుబతికే ఉంటారు

పారే నదిప్రవాహంలా

వీచే పవనంలా

అడవి తల్లి ఒడిలో

ఒదిగిపోయిన వాళ్లు

బతికే ఉంటారు.

పూచే పువ్వులో

పునాస పంటల్లో

పసిపిల్లల బోసి నవ్వుల్లో

పూరి గుడిసెల్లో కందిలయి

వాళ్లు బతికే ఉంటారు.

అమరులు వాళ్లు

అరుణకాంతులు వాళ్లు



తెలంగాణ ఉద్యమం సెట్‌బ్యాక్‌కు గురికావడంతో 2002 తర్వాత గెరిల్లా చర్యలు తగ్గాయి 2005 చివరిలో కొమరారం, గుండాల, శెట్టిపల్లి గ్రామాల పరిధిలో గతంతో పోల్చితే గెరిల్లా చర్యలు జరిగాయి. ఈ చర్యలు శత్రువు బలగాల్లో కొంత భయాందోళనకు గురి చేశాయి. ఈ చర్యలు జరగడానికి కా॥ హరిభూషణ్ మన పీఎల్‌జీఏ బలగాల్లో గొప్ప ప్రేరణ కల్పించాయి.

పోలీసు స్టేషన్‌లపై దాడులు చేయడానికి అనేక పథకాలు రచించి వాటిని అమలు చేయడానికి పూర్తి సన్నాహాలు చేసేవాడు. డైరెక్షనల్ మైన్స్‌తో పేల్చడానికి పెద్ద పెద్ద కంటెనర్స్, వాటర్ ట్యాంకు వెహికిల్స్ తయారీలను సమర్ధవంతంగా అమలు చేసేవాడు. ఆయుధాలు, తూటాలు సమకూర్చి యుద్ధ అవసరాలను తీర్చడానికి ఎంతో కష్టపడ్డాడు. గెరిల్లా యుద్ధంలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చిన బిగ్ ఏరియా వెపన్స్ (ఇంప్రూవైజ్డ్ ప్రాథమిక ఆర్టిలరి) తయారీలలో కూడా కా॥ హరిభూషణ్ కృషి చాలా మేరకు తోడ్పడిందనే చెప్పవచ్చు.

ఉత్తర తెలంగాణ (తెలంగాణ)లో దోపిడి పాలక వర్గాలు విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంతో అనేక అణిచివేత క్యాంపెయిన్లు చేపట్టారు. కొన్ని ఆపరేషన్స్ కామ్రేడ్ హరిభూషణ్‌ను లక్ష్యంగా చేసుకొని సాగాయి. 2016లో బొట్టెం, 2018లో పూజారీ కాంకేర్‌లలో శతృవు చేసిన దాడులు అందులో భాగమే. బొట్టెంలో పోలీసులు చేసిన దాడి సమయంలో కా. లక్ము దాద పేషంటుగా ఉన్నాడు. అయినప్పటికీ శక్తిని కూడదీసుకొని శత్రువును ధైర్యంగా ప్రతిఘటిస్తూ రిట్రీట్ అయినాడు. ఎన్నో శతృవు దాడులను అత్యంత ధైర్య సాహసాలతో ప్రతిఘటిస్తూ సురక్షితంగా బయట పడ్డాడు.

విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి శతృవు కొనసాగించిన అణిచివేత క్యాంపెయిన్లను ఓడించడానికి అనేక టీసీఓసిలలో కా. హరిభూషణ్ నాయకత్వం వహించి విజయాలను సాధించి పెట్టాడు. దండకారణ్యం, తెలంగాణల మధ్య మంచి సమన్వయం సాధించి జాయింట్ టీసిఓసిల ద్వారా శతృవు దాడులను తిప్పికొట్టడంలో ఎంతో కృషి చేశాడు.

2001లో కేంద్ర కమిటీ ప్రొటెక్షన్ ప్లాటూన్‌కు కమాండర్‌గా వుంటూ వివిధ మిలటరీ చర్యలకు నాయకత్వం వహించాడు. వ్యూహాత్మక ప్రాంతంలోకి శత్రువు చొరబడి ఎక్కడ కూంబింగ్ ఆపరేషన్స్ జరిగినా అక్కడికి వేగంగా వెళ్ళి శత్రు బలగాలపై కా. హరిభూషణ్ నాయకత్వంలో పిఎల్‌జీఏ బలగాలు దాడులు జరిపేవారు. 2001లో ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లా కోయిలీబేడా

బ్లాక్‌లో బాందే పోలీస్ స్టేషన్‌పై పీఎల్‌జీఏ దాడి చేసింది. ఈ దాడిలో రెండవ అసాల్ట్‌కు కమాండర్‌గా వ్యవహరించాడు. ఈ దాడి విఫలమైంది.

2006లో తెలంగాణకు చెందిన పీఎల్‌జీఏ బలగాలు రిట్రీట్ అయి దండకారణ్యం బలగాలతో కలిసి జాయింట్‌గా పోలీసు బలగాలపై దాడి చేయడం జరిగింది. కుంట ఏరియాలో గొడ్డలి గ్రామం వద్ద మన సమాచారం తెలిసి ఎస్‌పీఓలు మనపై దాడి చేయడానికి వచ్చారు. పీఎల్‌జీఏ వారిని ముందుగానే గమనించి వారిపై ఫైరింగ్ చేస్తూ ఒక కిలోమీటర్ దూరం తరిమికొట్టింది. అదే సమయంలో అరన్‌పూర్ ఘటనలో సీఆర్‌పీఎఫ్ బలగాలపై ఆంబుష్ చేశారు. దానిలో ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. ఈ ఘటనకు కూడా కా. హరిభూషణ్ నాయకత్వం వహించాడు.

2004లో మాడ్ డివిజన్‌లో తాకిలోడ్ వద్ద పోలీసులు వచ్చే సమాచారాన్ని తెలుసుకొని పీఎల్‌జీఏ రెయిడ్ నిర్వహించింది. ఇందులో ఇద్దరు పోలీసులు చావగా ముగ్గురు గాయపడ్డారు. ఈ రెయిడ్‌కు కా॥ హరిభూషణ్ కమాండర్‌గా బాధ్యత వహించాడు. ఇదే సంవత్సరం నారాయణపూర్ జిల్లా ఓర్చా బ్లాక్‌లోని దూంగా గ్రామం వద్ద చేసిన ఆంబుష్‌లో ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. ఈ ఆంబుష్‌కు కూడా తానే బాధ్యత వహించాడు.

దేశ విప్లవోద్యమ చరిత్రలోనే 2004 ఫిబ్రవరిలో జరిగిన ఒడిశాలోని కోరాపుట్ మల్టీరెయిడ్‌లో ప్రముఖమైన రెయిడ్‌గా ప్రసిద్ధి చెందింది. ఆ దాడిలో పిఎల్‌జీఏ 535 తుపాకులు తీసుకొచ్చింది. ఇక్కడ ఒక్క పోలీస్ మాత్రమే చనిపోయాడు. ఈ చర్య శత్రువుని పెద్ద గందరగోళాన్ని సృష్టించింది. అత్యంత ధైర్య సాహసాలతో ప్రదర్శించి పీఎల్‌జీఏ గొప్ప విజయాన్ని సాధించింది. ఇందులో కా॥ హరిభూషణ్ హెడ్ క్వార్టర్‌పై చేసిన ఒక అసాల్ట్ బ్యాచ్‌కు కమాండర్‌గా ముందుండి నాయకత్వం వహించాడు. క్యాడర్‌కు ధైర్యాన్ని కల్పిస్తూ ప్రోత్సాహానిచ్చాడు.

2007లో బీజాపూర్ జిల్లా రాణిబొదిలి పోలీస్ స్టేషన్ పై పీఎల్‌జీఏ రెయిడ్ చేసింది. ఈ ఘటనలో 55 మంది ఎస్‌పీఓ, సీఏఎఫ్ పోలీసులు మట్టికరిచారు. ప్రజలపై క్రూరంగా, పాశవికంగా దాడులు చేసిన విప్లవ ప్రతీఘాతుక ఎస్‌పీఓ బలగాలు పెద్ద సంఖ్యలో చావడంతో ప్రజలు సంబరాలు జరుపుకున్నారు. ప్రజలను ఉత్తేజ పరిచిన ఈ ఘటనలో కా॥ హరిభూషణ్ పాల్గొని పీఎల్‌జీఏను ఎంతో ఉత్సాహపరుస్తూ ముందుకు నడిపించాడు.

2013లో సుక్మాజిల్లాలోని మినప గ్రామం వద్ద పోలీసు బలగాలు కొత్తగా క్యాంపు పెట్టడానికి వచ్చాయి. పీఎల్‌జీఏ బలగాలు 13 రోజులు పాటు క్యాంపును చుట్టుముట్టి దాడి చేయడం జరిగింది. ఈ దాడిలో మొత్తంగా ఏడుగురు పోలీసులు చనిపోయారు. దీని ప్రభావంతో ఆ



నేలరాలుతాయి పర్యావరణ హింసలో అయినా చిగురిస్తాయి
అదే స్థానంలో ప్రాణవాయువునివ్వడం కోసం...
వాళ్లు ఒరిగి పోయారు పర్యావరణ రాజ్యహింసలో
అయినా చిగురిస్తారు
వేలాది పూరి గుడిసెల్లో.......

**– పీవీ కొండల్ రావు**

మెరవండి ... ఉరమండి
మిత్రమా...
ఆ మిణుక్కు మంటున్నది
నువ్వే కదా..
నేనేనే.. నీ గొంతు..
అవును నువ్వే..
ఆకాశంలో
పిల్లల కోడి
పొదుగులో
రెండు కొత్త
నక్షత్రాలు..
మీరంతా
అక్కడున్నారు
మెరవండి..
అప్పుడప్పుడు
పిడుగులై
కొన్నిసార్లు

# కొన్ని విప్లవ రచయితల కవితలు

**- క్రాంతి**

రాతిరి రెప్పలకు
మెలకువల్ని తగిలించి
పక్షుల కువకువలకు
రుతువుల రాకడను
పరిచయం చేసిన
మిణుగురులతో
ముచ్చటిస్తూ
కామ్రేడ్ యాప నారాయణతో
ముచ్చటిస్తూ
తూరుపును తరుముకొస్తున్న
విలుకాడు అతడు

**- శాఖమూరి రవి**

ప్రజల మనుషులు
వాళ్లు....
పత్రాల్లాంటివారు
అవి....
పత్రహరితాన్ని త్యాగం చేసి
ప్రజలకోసం ప్రాణవాయువునిస్తాయి......
వాళ్లు...
జీవితాలను త్యాగం చేసి ప్రజలకోసం ప్రాణవాయువునిదుస్తారు...
అవి...



క్యాంపును 13 రోజుల తర్వాత ఎత్తి వేశారు. వీరి తిరుగు ప్రయాణంలో పిఎల్‌జీఏ దాడి చేసింది. ఈ దాడికి కా॥ హరిభూషణ్ నేతృత్వం వహించాడు.

2021లో బీజాపూర్ జిల్లా జీరగూడెం గ్రామం వద్ద 'ఆపరేషన్ ప్రహార్'లో భాగంగా సమాచారంపై ఆధారపడి మనల్ని దెబ్బతీయడానికి 2 వేల మంది సంయుక్త బలగాలు మోహరించబడ్డాయి. ఆ సమాచారం తెలుసుకున్న పీఎల్‌జీఏ 750 మందితో కూడిన శత్రువు బ్యాచ్‌ను చుట్టుముట్టింది. నాలుగు గంటల పాటు ఈ వీరోచిత పోరాటం సాగింది. ఆధునాతన ఆయుధాలు కలిగిన శత్రువును రెండు కిలోమీటర్ల వరకు పిఎల్‌జీఏ పరుగులు పెట్టించింది. ఈ వీరోచిత పోరాటంలో కా॥ హరిభూషణ్ భాగస్వామ్యం వుంది. ఈ టీసిఓసిలో కోర్‌గ్రూప్, కమాండ్‌లో వుండి నిర్ణయాత్మక పాత్ర పోషించడమే కాదు అన్ని విధాలుగా సహాయ సహకారాలనందించాడు.

## కామ్రేడ్ యాప నారాయణ అస్తమయం

నీవు చెబుతున్నదంతా కామ్రేడ్ యాప నారాయణ తల కిందికి వంచి వింటాడు. తను మాట్లాడేటప్పుడు నీ కళ్ళలోకి చూసి మాట్లాడతాడు. మాటకు అనుగుణంగా చేతులు ఆడించడం లయగా ఉంటుంది. ఆయన ఎల్లప్పుడు ఎదుటివారికి సహాయం చేయాలనే ఆలోచనతోనే ఉంటాడు. పార్టీ రహస్యాలను అవసరం మేరకు అవసరమైన వారితోనే చర్చిస్తాడు. మాటల వొరవడిలో పడి రహస్యాలను ఎక్కడ బహిరంగపర్చడం ఉండదు. ఆచరణకు సంబంధించి తన మాటల్లోనే చెప్పాలంటే "నిరంతరం ఏదో పని చేయాలనే కోరిక ఉంటుందని" అంటాడు. అలా ఆయన ఎప్పుడు ఏదో పనిలో నిమగ్నం అయి ఉండేవాడు. ఈ కార్యాచరణ అంతా విప్లవం కోసమే. విప్లవం తప్ప ఆయనకు మరోధ్యాస లేదు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యం దెబ్బతింటూ వచ్చింది. తన ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని రోజు మందులు వాడడంతో పాటు ఉదయం పూట వ్యాయామం చేసేవాడు. అయినప్పటికీ, ఆయన ఆరోగ్యం క్షిణిస్తూ వచ్చింది. చివరకు కరోనా మహమ్మారి తాకిడితో అప్పటికే ఆస్తమా, బ్రాంకైటీస్, రక్తపోటుతో బాధపడుతున్న కామ్రేడ్ యాప నారాయణ గుండెపోటుతో తుది శ్వాస ఆగిపోయి ప్రాణాలను కోల్పోయాడు. శతృవు ఎన్‌కౌంటర్స్‌లో కా. హరిభూషణ్‌ను, హత్య చేయాలనే పథకాలు అన్ని విఫలమైనాయి. కానీ కరోనా మహమ్మారి ఆయనకు ఎలాంటి అవకాశం యివ్వకుండా బలి తీసుకొంది.

సామ్రాజ్యవాదులు సృష్టించిన కరోనా మహమ్మారి ప్రపంచ వ్యాపితంగా లక్షలాది మందిని బలిగొన్నది. చివరకు విప్లవకారులను కూడా బలి తీసుకొంటున్నది. కరోనా రెండవ వేవ్‌లోనే విప్లవకారులు కొందరు కరోనా వ్యాధికి గురైనారు. ఈ కరోనా రెండవ వేవ్‌తో కామ్రేడ్ యాప నారాయణ అమరులైనారు. మానవాళికి వినాశకరంగా తయారైన కరోనాను లేదా అలాంటి మహమ్మారులను ఎదుర్కోవాలంటే ఈ భూ ప్రపంచంలో సామ్రాజ్యవాదాన్ని నిర్మూలించాలి. మన దేశంలో సామ్రాజ్యవాదానికి ఊడిగం చేసే భారత అర్ధవలస-అర్ధభూస్వామ్య వ్యవస్థకు ప్రాతినిధ్యం వహిస్తున్న దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వర్గాలనూ కూలదోయాలి. భారతదేశంలో దీర్ఘకాల ప్రజాయుద్ధం ద్వారా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడం ద్వారా కామ్రేడ్ యాప నారాయణకు మనం నిజమైన నివాళినర్పించగలం. ఆ కార్య సాధనకు మనమంతా దృఢంగా ముందుకు సాగాలి.

తెలంగాణ పార్టీ నూతన అనుభవం - భారత విప్లవ కొత్త పాఠం
- 30 ఏళ్ళ మహా ప్రస్థానంలో...ఓ.... హరిభూషనా..!
- నీ నిస్వార్థ త్యాగం ముందు రన్నా...ఓ.... హరిభూషనా..!
- గా హిమాలయమే ఒంగీ దండం బెట్టే...ఓ.... హరిభూషనా..!



కా. లక్మదాద క్యాడర్లకు నిరంతరం రాజకీయాలు బోధిస్తూ వాళ్లలో దృఢ సంకల్పాన్ని నింపేవాడు. ప్రతి వ్యక్తిలో అభివృద్ధిని కోరుకునేవాడు. ఆయనతో క్యాడర్స్ ఏ విషయాన్నైన నిస్సందేహంగ మాట్లాడేవాళ్లు అంతగా ఆయన క్యాడర్ విశ్వాసాలను చూరగొన్నాడు. అందుకే క్యాడర్ ఆయనను అమితంగా ఇష్టపడతారు. ఎవరు ఏ విషయాన్ని తెలుసుకోవాలని అడిగినా వాళ్లకు అర్థమయ్యేలా చెప్పగలిగే పరిజ్ఞానం ఆయనది. ఆయనను ఆ విధంగా ప్రజా ఉద్యమమే తయారుచేసుకుంది.

విప్లవోద్యమ అవసరాల రీత్యా నన్ను వేరే ప్రాంతానికి బదిలీ చేసారు. అలా 2019 సెప్టెంబర్‌లో ఆయన దగ్గరి నుండి విడిపోయాను. తర్వాత ఆయనను కలవడానికి 20 నెలల గ్యాప్ వచ్చింది. ఈ గ్యాప్‌లో ఆయన ఉత్తరాలు రాసేవాడు. ఆ ఉత్తరాల్లో తెలంగాణ ఉద్యమ పరిస్థితి గురించి రాసేవాడు. వర్గ పోరాటానికి ప్రజలను సంసిద్ధులను చేయడానికి కృషి చేయాల్సిన అవసరాన్ని రాసేవాడు. విప్లవోద్యమాన్ని విశాల ప్రజానీకంలోకి తీసుకెళ్లడంలో ఏర్పడుతున్న లోపాలను వాటి నుండి బయటపడడానికి తీసుకోవల్సిన ఎత్తుగడలను రాసేవాడు. వర్తమాన పరిస్థితులకు మన కర్తవ్యాలు ఉంటున్నాయా లేవా అనేది నిషితంగా పరిశీలించి చర్చించాలని రాసేవాడు.

ఇరవై నెలల గ్యాప్ తర్వాత గత మే నెలలో కా. లక్మదాద కలిసాడు. అతను మీటింగ్ పనుల్లో తీరిక లేకుండ ఉండడం వల్ల మాట్లాడడం కుదరలేదు. ఆయన అమరుడవ్వడానికి 15 రోజుల ముందు నాతో మాట్లాడాడు. ఈ మధ్య కాలంలో నాకు సన్నిహితులైన కామ్రేడ్స్ అమరులయ్యారు. మాటల్లో వాళ్ళ ప్రస్తావన వచ్చి కంట నీరు పెట్టుకొని బాధపడ్డప్పుడు, వారు మృత్యుంజయులు అని విప్లవకారుల ముఖాల్లో బాధకనిపించకూడదు నిత్యం ముఖంలో చిరునవ్వు తొణికిసలాడాలి అన్నాడు. తెలంగాణ యువతకు మీరంత ఆదర్శంగా నిలవాలని నూతన శక్తుల తయారీ ఆవశ్యకత మనందరిపై ఉందని అన్నాడు.

సామ్రాజ్యవాదం అంతం కానంతవరకు కా. లక్మదాదను మన నుండి దూరం చేసిన ఇలాంటి మహమ్మారీలు పుట్టుకొస్తూనే ఉంటాయి. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికీ కరోనాతో నాలుగున్నర కోట్ల ప్రజలు మరణించారు. కరోనా లాక్‌డౌన్ సమయంలో పీడిత ప్రజలు మునుపెన్నడూ ఎదుర్కోని కష్టాలను ఎదుర్కొన్నారు. సామ్రాజ్యవాదులు, ప్రభుత్వాలు ఓ చిన్న వైరస్‌ను ఎదుర్కోవడంలో అవి ఎంతగా చతికిలబడ్డాయో అందరికి అర్థమైంది. "వ్యవసాయక విప్లవమే ప్రజాస్వామ్యాన్ని సాధించేందుకు సామ్రాజ్యవాదాన్ని ఫాసిస్టు పాలనను ఓడించేందుకు, బలమైన ప్రజాశక్తిని సమీకరించేందుకు అత్యంత ప్రభావవంతమైన సాధనం.

కా. హరిభూషణ్ ఆశయాలను పరిపూర్తి చేయడానికి ఆయన ఇచ్చిన ప్రేరణతో కడవరకు విప్లవానికి అంకితమవ్వడమే ఆయనకిచ్చే నివాళి.

తర్వాత 2019లో ఏపీటీ కుదిరింది. ఒక రోజంతా ప్రయాణించి ఏపీటీకి చేరుకున్నాం. అది ఎండాకాలం మార్చి నెల ఎండలు చిర చిర మండుతున్నాయి. అప్పుడే కా. లక్ముదాద నాకు మొదటి పరిచయం. ఆయన మంచి దృఢకాయుడు ఎండకు అతని టోపీపై నక్షత్రం దగ దగ మెరుస్తోంది. నన్ను చూసి నవ్వి లాల్‌సలాం చెప్పి నిన్ను కలవాలని చాలా రోజుల నుండి ఎదురు చూస్తున్నాం కామ్రేడ్ అని చిరునవ్వుతో అన్నాడు. కా. లక్ముదాద అన్నిటికి చిరునవ్వుతోనే మాట్లాడేవాడు. కుశల ప్రశ్నలు అయిపోయాక పంది మాంసంతో భోజనాలు ముగిశాయి. ఆ రోజు ఆయనను చూసాక అతనితో మాట్లాడాక విప్లవకారులు తాము ఎంచుకున్న మార్గంలో ఎలా హుషారుగా ఉంటామనేది అర్థమైంది.

తెలంగాణ, ఏపీ ఉద్యమం సెట్‌బ్యాక్ పరిస్థితి, నేటి ఉద్యమ పరిస్థితి, ఉద్యమ అవసరాలు ఇలా రెండు గంటల పాటు వివరించాడు. నేటి వర్గపోరాట ఆవశ్యకతను నాతో చర్చించాడు. ఎట్లాగు అన్ని వదులుకొని వచ్చేసావు. మనల్ని మనం దృఢ సంకల్పంతో తయారు చేసుకోవాలని పీడిత ప్రజలకోసం నిలబడాలని అన్నాడు. అతను సూటిగా మాట్లాడే మాటతీరు నన్ను చాలా ఆకట్టుకుంది. అతను పరిచయమైన ఎవరికైన అతి తొందరగా సన్నిహితుడుగ మారిపోతాడు. అతనిని ఎవరైన ప్రేమించకుండా ఉండడం అసాధ్యం.

నేను వచ్చాక కొత్తలో కా. లక్ముదాదతో 5 నెలలు వరకు ఉన్నాను. తోటి గెరిల్లాలతో పనుల్లో కలిసిపోవాలంటె భాష నేర్చుకోవాలి అని కోయ, హిందీ భాషల ప్రాముఖ్యతను చెప్పాడు. ఆయన ప్రజలను అమితంగ ప్రేమించేవాడు. ఆయన మంచి హాస్యస్ఫూర్తి కలిగిన వ్యక్తి అందరితో ఆత్మీయంగా, స్నేహంగా, చమత్కారంతో అత్యంత నిజాయితీగా ప్రవర్తించేవాడు. ఆయన మేధోసంపత్తి అమోఘమైనది. ఆయనకు చదవడమంటే ఎడతెగని వ్యామోహం గంటల తరబడి అధ్యయనం చేసేవాడు. అతని డేరాలో రాత్రి 12, 1 గంటల వరకు లైటు వెలుగుతూ ఉండేది. కా. లక్ముదాద తన అనుభవం నుండి జరిగిన సంఘటనలు వివరంగా చెప్పేవాడు. ఆయనతో మామూలుగ జరిగే సంభాషణలు రాజకీయ, సైద్ధాంతిక చర్చలుగా మారిపోయేవి. ఉత్తర తెలంగాణను గెరిల్లా జోన్ దిశగా పునర్వికాసం చేయాలంటే, దానికి సంబంధించి ఏం చేయాలి అని మా సలహాలు, అభిప్రాయాలు అడిగి తెలుసుకునేవాడు. తనకి తెలియని విషయాలను ఎవరనైన నిర్మొహమాటంగా అడిగి తెలుసుకునేవాడు. ఆటుపోట్లను ఎదుర్కుంటూ ముందుకు సాగుతున్న తెలంగాణ ఉద్యమాన్ని ఒక బలమైన శక్తిగా పునర్‌నిర్మించాలని తపనపడుతుండేవాడు. దాని కోసం అహర్నిశలు శ్రమించాడు. తెలంగాణ ఉద్యమానికి, డీకే విప్లవోద్యమం వెన్నుదన్నుగా ఉన్నదని ప్రతీసారీ సంభాషణలో గుర్తుచేసేవాడు.



# స్పందనలు

## నా ప్రయాణంలో మార్గదర్శి, గొప్ప ప్రేరణశీలి కా॥ హరిభూషణ్

– వివేక్

***కామ్రేడ్ హరిభూషణ్‌ను విప్లవోద్యమ నాయకుడిగా***
***ప్రజలే తయారు చేసుకున్నారు!***
***పోరాట యోధులను ఎంతో మందిని***
***ప్రజాయుద్ధంలో ప్రజలే తయారు చేసుకుంటారు!***
***ప్రజలే చరిత్ర నిర్మాతలని***
***వర్గపోరాటం ద్వారా ప్రజలే నిరూపిస్తారు!***
***ప్రజలే నూతన సమాజానికి నాంది అవుతారు!***

కామ్రేడ్ లక్ము దాదా అమరత్వ వార్త విన్న తర్వాత రెండు రోజుల వరకు నా గుండె బరువెక్కినట్లయింది. ఏ పని చేయాలన్న అతని జ్ఞాపకాలే గుర్తుకొస్తున్నాయి. కష్టమొస్తే కన్నీరు పెట్టుకోకూడదు దైర్యంగా ఉండాలని మామయ్య చెప్పిన జ్ఞాపకాలు గుర్తుకున్న బాధ కన్నీరులా బయటికొస్తదనీ ఆ రోజే తెలిసింది. నాకు అత్యంత సన్నిహితుడు ప్రభాకరన్న అమరుడైనప్పుడు కన్నీరు రాలేదు, మాట కూడా రాలేదు, కాని బాధ మాత్రం వచ్చింది. కామ్రేడ్ యాప నారాయణ(లక్ము దాదా హరిభూషణ్) జ్ఞాపకాలను గుర్తుచేసుకోవడమంటే తన జీవితంతో పెనవేసుకుపోయిన విప్లవాచరణ గురించే గుర్తుచేసుకోవాలి. దోపిడీ పాలకవర్గాలపై తను సంఘటితపరిచిన ప్రజల చైతన్యమే గుర్తు చేసుకోవాలి.

కామ్రేడ్ లక్ము దాదా 2010లో నారు పరిచయం అయినాడు. మొదటి సారి కలిసిన పరిచయం విప్లవం గురించి ఆలోచించాలనే విధంగా నన్ను చాలా ప్రభావితం చేసింది. కొన్ని సంవత్సరాల తర్వాత విప్లవంలోకి వచ్చిన తర్వాత పార్టీ బాధ్యతల రీత్యా అతన్ని కలిసే అవకాశం లేకున్నా అతని ఉత్తరాలలో తెలంగాణ భవిష్యత్తును కల్లకు కట్టినట్లు రిపోర్టు రాసేవాడు. తెలంగాణ విప్లవోద్యమాన్ని పునర్వికాసం చేయడానికి విద్యార్థులను, మేధావులను, మన విప్లవ శక్తులను, పీడిత ప్రజలను ఎలా సంఘటిత పరచాలి, నిర్బంధంలో మన పార్టీ పని విధానం

ఎలా కొనసాగించాలి అనే విషయాలు రాస్తూ, పార్టీ ఇచ్చిన బాధ్యతలను పరిపూర్తి చేయడానికి నీవు రాజకీయంగా, మిలటరీ పరంగా, మానసికంగా దృఢంగా నిలబడి పోరాడాలని, తెలంగాణ విద్యార్థి యువతకు ఆదర్శంగా నిలవాలని కామ్రేడ్ లక్ష్మ దాదా నాకు ఉత్తరాలలో రాసేవాడు. పీడిత ప్రజల కోసం మన తల్లి తండ్రులకు దూరమైనా వారి గురించి బాధపడవద్దంటూ, నిరంతరం తను అమరుడయ్యేంత వరకు నాకు ప్రేరణనిస్తూండేవాడు. అతని అమరత్వం విప్లవ మార్గదర్శిగా నాకు ఎంత నష్టమో, భారత విప్లవోద్యమానికి, పీడిత ప్రజలకు, ముఖ్యంగా తెలంగాణ విప్లవోద్యమానికి తీరని నష్టం.

**దోపిడీ పాలక వర్గాల స్వభావం తెలిసినప్పటికీ మన పార్టీ రాజకీయాలు నాకు తెలీదు. అప్పుడు భూమి ఎలా పుట్టింది, భూమిపై జీవులు ఎలా పుట్టాయి, మానవజాతి ఎలా అభివృద్ధి చెందింది, మనిషిపై దోపిడీ ఎలా పుట్టింది, సమాజాలు మారుతున్నాయి, దోపిడీ రూపాలు మారుతున్నాయి, కానీ దోపిడీ అంతమవడం లేదు. దాన్ని మార్చాలంటే మనం వర్గ పోరాటం ఎలా కొనసాగించాలి అనే విషయాలు ఆ రోజు నాతో చర్చించాడు. కామ్రేడ్ శాఖమూరి అప్పారావు అమరత్వం గురించి, అతని త్యాగ స్ఫూర్తి గురించి చెప్పాడు. అతడు మాట్లాడే విధానం చాలా బాగుండేది. గంభీరమైన ఆకారంతో సున్నితమైన గొంతుతో స్పష్టంగా మాట్లాడుతూ, ప్రేమగా ఆదరించేవాడు. ప్రతి విషయం పట్ల తన నిశితమైన దృష్టి, అందరితో కామ్రేడ్లీ సంబంధం కలిగి వుండడం అతనిలో నాకు చాలా నచ్చేవి.**

నేను 10వ తరగతి చదువు ముగించుకుని ఇంటర్ మీడియట్‌లో చేరాను. మొదటి రోజు కాలేజ్‌కి వెళ్లి వచ్చాను. కొత్త ఫ్రెండ్స్, కొత్త లెక్చరర్స్, కొత్త వాతావరణంతో ఇంటికి వచ్చేసరికి ఎంట్రా నానీ కాలేజ్ వాతవరణం ఎలా వుందనే అమ్మ చిరునవ్వు ఇప్పటికి నాకు జ్ఞాపకం. ఆ తరువాత అమ్మ, మామయ్య ఇద్దరు ఇప్పుడు నీవు ప్రభాకరన్న అనే కామ్రేడ్‌ను కలుస్తున్నావ్ అని చెప్పారు. రక్తం పంచుకుని పుట్టినట్టే అన్ని విషయాలనూ పంచుకునే వాళ్ళు అమ్మ, మామయ్య. అమ్మకు తెలియకుండా ఏ పని చేయని మామయ్య, అమ్మ అనుమతితోనే నన్ను విప్లవకారుడిగా తయారు చేయాలనుకున్నాడు. అలా ప్రభాకరన్నను కలిసి వచ్చిన తరువాత నిర్బంధం ఇంకా పెరిగి ప్రభాకరన్నను మొత్తంగా డీకేలోనే వుండాలనీ, మైదాన ప్రాంతంలో ఇక వెళ్లొద్దని పార్టీ నిర్ణయించింది. తర్వాత ఒకసారి డీకేకు ఏపీటీకి వెళ్ళాల్సిన అవసరం



## నేటి తరానికి మార్గదర్శి కా. లక్ష్మదాద

– అమరేందర్

**కా. లక్ష్మదాద క్యాడర్లకు నిరంతరం రాజకీయాలు బోధిస్తూ వాళ్లలో దృఢ సంకల్పాన్ని నింపేవాడు. ప్రతి వ్యక్తిలో అభివృద్ధిని కోరుకునేవాడు. ఆయనతో క్యాడర్స్ ఏ విషయాన్నైన నిస్సందేహంగ మాట్లాడేవాళ్లు అంతగా ఆయన క్యాడర్ విశ్వాసాలను చూరగొన్నాడు. అందుకే క్యాడర్ ఆయనను అమితంగా ఇష్టపడతారు. ఎవరు ఏ విషయాన్ని తెలుసుకోవాలని అడిగినా వాళ్లకు అర్థమయ్యేలా చెప్పగలిగే పరిజ్ఞానం ఆయనది. ఆయనను ఆ విధంగా ప్రజా ఉద్యమమే తయారుచేసుకుంది.**

నేను ఉద్యమంలోకి వచ్చాక నాపై ఎంతో ప్రభావాన్ని వేసి నన్ను ఆకట్టుకున్న కొద్ది మంది కామ్రేడ్స్‌లో కా. హరిభూషణ్ ఒకరు. ఆయన అమరత్వం నన్ను వ్యక్తిగతంగా చాలా కలచివేసింది. తడుముకున్న ప్రతీసారి అతని జ్ఞాపకాలు గుండెల్లో గుచ్చుకుంటున్నాయి.

ఆయన తెలంగాణ ప్రజలకు హరిభూషణ్‌గా, డీకే ప్రజలకు, క్యాడర్‌కు లక్ష్మదాదగా సుపరిచితుడు.

కరోనా రూపంలోని వ్యవస్థ ఆయనను మన నుండి దూరం చేసింది. ఇటువంటి సంక్లిష్టమైన కాలంలో ఆయన మన నుండి దూరమవడం మనందరిలో ఎంతో వెలితిని నింపింది ఆయన అమరత్వం. మార్గదర్శిగా మా తరానికి, ప్రజా ఉద్యమానికి ఇప్పటికిప్పుడే పూడ్చుకోలేని నష్టం.

అది 2015 నేను10వ తరగతి చదువుతున్న రోజులు. ఒకరోజు పొద్దున్నే టీ.వి. ఆన్ చేసి వార్తలు చూస్తున్నాను. ఛత్తీస్‌ఘఢ్–తెలంగాణ బార్డర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్లో ఇద్దరు ఆదివాసీ మహిళా కామ్రేడ్స్‌తో సూర్యపేటకు చెందిన కా. వివేక్ అమరత్వపు వార్త వచ్చింది. తర్వాత కొద్ది నెలలకే కా. శృతి, కా. సాగర్ ల ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్లకు నిరసనగా ప్రజా తిరుగుబాటు వెల్లువలా సాగింది. వీళ్ల అమరత్వం నన్ను చాలా ఆలోచింపచేసింది. (నేను ఆ గూటి పక్షినే అనే విధంగా కేసీఆర్ ఈ ఎన్‌కౌంటర్ ద్వారా తన దోపిడీ స్వభావాన్ని బహిర్గత పరుచుకున్నాడు.) అప్పుడే పూర్తికాలం విప్లవ జీవితం గడపాలని నిర్ణయించుకున్నాను. మా బంధువు ద్వారా విద్యార్థి రంగంలో అడుగుపెట్టి అక్కడే విప్లవ ఓనమాలు నేర్చుకున్నాను. నా బాధ్యులతో నేను ఫీల్డుకు వెలతానని పెట్టిన ప్రపోజల్‌ను పార్టీ అంగీకరించింది. కా. హరిభూషణ్ అన్న రమ్మన్నాడని పిలుపు వచ్చిందని చెప్పారు. ఎట్టకేలకు నాలుగు సంవత్సరాల

ఏదైనా పద్ధతులు ఉన్నాయా? జీవితాన్నే అత్యంత కఠోరమైన ఆచరణాత్మక ప్రయోగంగా మలుచుకోవడం వెనుక పనిచేసిన శక్తి ఏమిటి? ఈ క్రమంలో వ్యక్తులుగా గడించిన అనుభవాలేమిటి? వ్యక్తులకు కలిగిన అనుభవాలు ఒక అత్యున్నత సామూహికతలో ఎలా ప్రతిఫలించాయి? వేటిని ఎలా వడగట్టి సాంద్రీకరించి అది సొంతం చేసుకున్నది? జ్ఞానంగా మార్చుకున్నది? ఈ క్రమంలో తిరిగి ఆ వ్యక్తుల మేధో, హృదయ వైశాల్యం ఎలా విస్తరించింది? విప్లవోద్యమంతా సంతరించుకున్న విలువలకు ఒక భౌతిక, సజీవ మూర్తిమత్వంగా వాళ్లు ఎలా తయారయ్యారు? ఇలాంటి వేల, లక్షల మందిని తనలో కలుపుకపోయిన విప్లవోద్యమాన్ని ఉద్వేగ రహితంగా, తార్కికంగా విశ్లేషించడానికి ఇప్పటికైనా మన దగ్గర పరికరాలేమైనా ఉన్నాయా?

హరిభూషణ్ ఇవాళ విప్లవంలో అనేక మందిలో ఒకరు. కానీ ఆయనగాని, సారక్కగాని ఇలా ఉదాహరణగా మన ముందు నిలబడ్డారు. ఇలాంటి సందర్భాలు భారత విప్లవోద్యమ చరిత్రలో ఎన్నో వచ్చి ఉండవచ్చు. కానీ విప్లవోద్యమం చుట్టూ అయినవాళ్లూ, కానివాళ్లూ, శత్రువులూ అనేక ప్రశ్నలు సంధిస్తున్న సమయం ఇది. అలాగే నలభై ఏళ్ల పరివర్తనా క్రమం హరిభూషణ్, భారతిగా మన కళ్ల ముందు వచ్చి నిలబడింది. ఒక ఆదివాసీ విప్లవోద్యమానికి కేంద్ర నాయకుడు కావడమనే విషయాన్ని విశ్లేషకులు ఎలా చూస్తారు? ఇదొక అద్భుతమంటే సరిపోదు. అలాగే ఇది సామాన్యమైనదీ కాదు. ఇది వ్యక్తులుగా వాళ్ల ప్రయాణమే కాదు. వేలాది, లక్షలాది మంది, ఒక్క ఆదివాసులే కాదు, సమస్త పీడిత అస్తిత్వ సమూహాలు ఇందులో భాగం. ఇంకోపక్కన విప్లవోద్యమం దళితులను నాయకులుగా చేయలేదని అనే వాళ్లు ఉన్నారు. స్త్రీలను అస్సలు ఎదగనీయదని అంటారు. ఆదివాసులను కాల్బలంగానే వాడుకుంటోందని అంటారు. బహుజనులకు అక్కడ చోటేదని నిట్టూర్పులు విడుస్తారు. అబ్బే మరీ అంత అన్యాయం కాదు కాని ఈ సమూహాలను పట్టించుకోవలసినట్లు పట్టించుకోలేదని జంటిల్‌గా అనే. వాళ్లుంటారు

ఇవన్నీ నిజాలా, అబద్ధాలా అనే చర్చలోకి వెళ్లనవసరం లేదు. ఇప్పటికే ఎందరో ఉన్నప్పటికీ, ఈ రోజు యాపనారాయణ అనే ఆదివాసీ విప్లవోద్యమంలో కేంద్ర నాయకుడనే సత్యం తెలుస్తున్నది కదా. పైన చెప్పిన దృష్టి కోణాలను మార్చుకోమనడం లేదు. కనీసం పునః సమీక్షించుకుంటారా? మరణంలోనూ హరిభూషణ్, సారక్క వేస్తున్న ప్రశ్న ఇదే.



వచ్చింది. ఇంటర్ ఎగ్జామ్స్ నడుస్తున్నాయి. సివిక్స్ ఎగ్జామ్‌కి నాలుగు రోజుల గ్యాప్ వచ్చింది. అదే రోజు కామ్రేడ్ శాఖమూరి అప్పరావు ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్లు పత్రికలు, మీడియా చేసే ప్రచార వార్తలు వింటూనే బయలు దేరాము. మా ప్రయాణం సాగి ఏపీటీ చేరుకున్నాం. ఏపీటీ కలిసిన తరువాత కొన్ని గంటలు నడిచి మన కామ్రేడ్స్ వుండే దేరాకి చేరుకున్నాం. చీకటి నడి రాత్రిని దాటిపోయింది. మాతో పాటే వచ్చిన కామ్రేడ్ పువ్వర్తి ఎన్‌కౌంటర్‌లో అమరుడయిన కామ్రేడ్ దుర్గం రాజు తిండి తీసుకొచ్చి మాతోనే వున్నాడు. అందరిని కలిసే అవకాశం బయటినుండి వచ్చిన వారికి వుండదని మనందరికి తెలిసిన విషయమే. కొంత మంది కామ్రేడ్స్ మాత్రమే వున్నారు. చాలా సమయం మామయ్య మాట్లాడి వచ్చి నిన్ను ఒక అన్న పిలుస్తున్నాడు వెళ్లు అన్నాడు. అప్పుడు నేను తన దేరాలోకి వెళ్లాను ముందు తనే పలకరించి బాగున్నావ కామ్రేడ్ అంటూ నన్ను పరిచయం చేసుకున్నాడు. దోపిడీ పాలక వర్గాల స్వభావం తెలిసినప్పటికీ మన పార్టీ రాజకీయాలు నాకు తెలిదు. అప్పుడు భూమి ఎలా పుట్టింది, భూమిపై జీవులు ఎలా పుట్టాయి, మానవజాతి ఎలా అభివృద్ధి చెందింది, మనిషిపై దోపిడీ ఎలా పుట్టింది, సమాజాలు మారుతున్నాయి, దోపిడీ రూపాలు మారుతున్నాయి, కానీ దోపిడీ అంతమవడం లేదు. దాన్ని మార్చలంటే మనం వర్గ పోరాటం ఎలా కొనసాగించాలి అనే విషయాలు ఆ రోజు నాతో చర్చించాడు. కామ్రేడ్ శాఖమూరి అప్పారావు అమరత్వం గురించి, అతని త్యాగ స్ఫూర్తి గురించి చెప్పాడు. అతడు మాట్లాడే విధానం చాలా బాగుండేది. గంభీరమైన ఆకారంతో సున్నితమైన గొంతుతో స్పష్టంగా మాట్లాడుతూ, ప్రేమగా ఆదరించేవాడు. ప్రతి విషయం పట్ల తన నిశితమైన దృష్టి, అందరితో కామ్రేడ్లీ సంబంధం కలిగి వుండడం అతనిలో నాకు చాలా నచ్చేవి.

నేను కొరియర్‌గా పని చేస్తున్నప్పుడు నాకు కొన్ని ముఖ్యమైన పనులను చెప్పేవాడు. అయితే పార్టీ అవసరాలు చెపుతూ, పార్టీ కృషికి ఎలా అంకితమవాలని నన్ను సంసిద్ధున్ని చేస్తూ, మన రహస్య పార్టీ పని విధానాన్ని గుర్తు చేసేవాడు. ఓ సారి లక్ము దాదా నాకు ఫోన్ చేసినపుడు నా ఫోన్‌తో మా అమ్మ మాట్లాడింది. మా అమ్మ నన్ను అడిగినపుడు హరిభూషణ్ అన్న అని చెప్పగానే అమ్మ చాలా సంతోషపడింది.

ఆ సమయంలోనే తెలంగాణ మలి దశ ఉద్యమం నడుస్తున్నది. ఆ ఉద్యమంలో విద్యార్థుల పాత్ర ఎలా వుండాలి, తెలంగాణ వస్తేనే ప్రజల సమస్య పరిష్కారం కాదు, ప్రజాస్వామ్య తెలంగాణకై పోరాడాలి, బూర్జువా రాజకీయ పార్టీలు ఎంత పోరాడినా వారి రాజకీయ అధికార ప్రయోజనాలకే పోరాడుతారు తప్ప ప్రజల కోసం కాదని చెప్పేవాడు. అయితే నాకున్న టెక్నికల్

సమస్యలతో ఏ విద్యార్థి సంఘాలతో కలిసి తెలంగాణ ఉద్యమంలో పనిచేయలేదు. అడప దడపా బంద్‌ల కోసం విద్యార్థి సంఘాలు కాలేజ్‌కి వచ్చినపుడు వారితో కలిసి ధర్నా ప్రదర్శనలలో పాల్గొనేవాడిని. అలా కొన్ని రోజుల తర్వాత మా పనులు ఎక్స్‌పోజ్ అయి అరెస్టు అయ్యాను. అపుడు నాపై కొందరు పోలీసులు చేయి చేసుకున్నారు. ఇంటరాగేషన్‌లో నాకు హరిభూషణ్, సుధాకర్ పరిచయం వున్నారని పోలీసులతో చెప్పాను. వాళ్ళు నన్ను విప్లవంలోకి ఎప్పుడస్తావనీ అడిగినపుడు వెళతాననీ చెప్పాను. కానీ హరిభూషణ్ అన్న డిగ్రీ పూర్తి చేసి వద్దువులే అన్నాడనీ పోలీసులతో చెప్పగానే అప్పటివరకు నాపై చేయి చేసుకున్న సాధారణ పోలీసులు నన్ను గౌరవించడం మొదలు పెట్టారు. నేను విప్లవంలోకి వెళతానని నా అభిప్రాయాన్ని చెప్పగానే దానికి కొంత మంది పోలీసు అధికారులు మాత్రం నాతో అసభ్యకరంగా మాట్లాడారు. నేను చిన్నగున్నప్పటి నుండి చూస్తున్నాను ఎప్పుడు మాపై వేధింపులే మావోయిస్టులకు సహకరించకపోయినా మమ్మల్ని వేధించేవారు మీరు. ఇలాంటి పరిస్థితుల్లోనే మా మామతో పాటు మేము మావోయిస్టు ముద్ర వేసుకున్నామన్నాను. నాకు ఈ పోలీసు వ్యవస్థ గురించి, పోలీసు రాజ్య హింస గురించి చిన్నప్పటి నుండే ప్రత్యక్షంగా చూసాను. వారి తప్పుడు మాటలను ఎవరు పట్టించుకుంటారనిపించింది.

తెలంగాణ వచ్చిన ప్రజల ఆకాంక్షలు తీరడం లేదని ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి రంగం నుండి పోరాడి విప్లవోద్యమం బాట పట్టిన శృతి, వివేక్, సాగర్ ల బూటకపు ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకంగా ప్రజల తిరుగుబాటు పెద్ద ఎత్తున ఎగిసిపడింది. తెలంగాణ పాలక ప్రభుత్వ స్వభావం ప్రజలకు పూర్తిగా అర్థమయింది. ఆ సమయంలో పార్టీ స్టాండ్‌ను ప్రజల ముందుంచడంలో కామ్రేడ్ లక్మ దాదా ముఖ్య భూమిక పోషించాడు. తెలంగాణలో కేసీఆర్ దోపిడీ పాలనను ప్రజలకు బహిర్గతం చేస్తూ, కేసీఆర్ నిరంకుశ, ఆధిపత్య అధికారాన్ని వ్యతిరేకిస్తూ, తెలంగాణ ప్రజల ప్రత్యామ్నాయ పోరాట మార్గమైన ప్రజాస్వామిక తెలంగాణ ఉద్యమానికై అన్ని వర్గాల ప్రజలను ఏకం చేయడంలో నిరంతరం కృషి చేశాడు. అందులో ఎదిగి వచ్చిన ప్రగతిశీల శక్తులను, విద్యార్థులను, మేధావులను విప్లవం వైపు ఆకర్షించాడు. నూతన కేడర్ల భర్తీకై ఆహర్నిషలు కృషి చేసాడు. విద్యార్థి రంగం నుండి విప్లవంలో భర్తీ అయిన కామ్రేడ్స్‌ను పార్టీ అవసరాల రీత్యా వారిని అర్థం చేయించి ఉద్యమంలో వివిధ రంగాలకు కేటాయించేవాడు. అలాంటి ఎన్నో సమర్థతలు కామ్రేడ్ లక్మ దాదాకు మెండుగా వున్నాయి.

పోలీసుల నిర్బంధం పెరిగి నేను మళ్ళీ 4 సంవత్సరాల తర్వాత పార్టీని కలిసే అవకాశం వచ్చింది. వచ్చి కలిసిన తర్వాత ఇంకా నాకు ఇంటికి వెళ్ళాలని లేదు. ఇక్కడే నా జీవితం



విప్లవకారులకు ఆర్థిక, రాజకీయ విషయాలు తెలుసేమోగాని భాషా సాంస్కృతిక విషయాలు తెలియవని కొందరు మేధావులు అంటుంటారు. హరిభూషణ్ ఆ రచనలో లోతైన సాంస్కృతిక విషయాలను ప్రస్తావించాడు. తన జీవన మూలాల్లోని ఆదివాసీ భాషా సంస్కృతుల ప్రస్తావనలు కూడా ఉండొచ్చు. తెలంగాణ ప్రాంతీయ ముద్ర కూడా ఉండవచ్చు. కానీ మౌలికంగా ఆయన భాషా సాంస్కృతిక వికాసాన్ని ప్రజల వైపు నుంచి విశ్లేషించాడు. వర్గ దృష్టితో చూస్తూ ప్రపంచ తెలుగు మహా సభలను బహిష్కరించమని పిలుపు ఇచ్చాడు.

ఇంత విస్తృతి ఎలా సాధ్యమైంది? ఆయనలాంటి వాళ్లంతా ఎలా రూపొందారు? అది వ్యక్తుల ప్రత్యేకతలు, సంసిద్ధతలకు సంబంధించిందే కాదు. ఉదాహరణకు ఒక ఆదివాసీగా హరిభూషణ్‌కు ఆ తరంలోనే కాలేజీ చదువుల వంటి కొన్ని అనుకూలతలు ఉండవచ్చు. కానీ మొత్తంగానే విప్లవోద్యమం అంతర్గతంగా ఒక మహత్తర పరివర్తనా క్రమాన్ని సాధించింది. ఇలాంటిదేదీ లేకుండా ఒక పార్టీ విప్లవం తేగల సత్తాను యథాతథంగా ప్రదర్శించలేదు. బహుశా ఇది ఒక్కో దేశంలో ఒక్కోలా ఉండవచ్చు. మన దేశంలో ఈ ప్రాసెస్‌ను సాధించలేని నిర్మాణాలు కూడా ఉన్నాయి. అది ఉన్న నిర్మాణాలే వేయి కత్తివేట్లకైనా, వందల శిశిరాల్లో అయినా చిగురిస్తునే ఉన్నాయి. ఇలాంటి ప్రాసెస్‌లో హరిభూషణ్, సారక్క లాంటి ఆదివాసులు, దళిత బహుజనులు, మహిళలు వ్యక్తులుగా, సమూహాలుగా భాగం కావడం వల్లే విప్లవోద్యమం ఎంతో నేర్చుకొని ఉంటుంది. బహుశా దాని లర్నింగ్ ప్రాసెసే మనకు హరిభూషణ్ అవగాహనా విస్తృతిగా కనిపిస్తున్నది. ఇది కేవలం ఆదివాసీ ప్రజలకు మాత్రమే వర్తించేది కాదు. అన్ని పీడిత అస్తిత్వ ప్రజలు విప్లవోద్యమంలో ఎలా భాగమవుతున్నారో పరిశీలించడానికి ఈ రోజు యాప నారాయణ, సిద్దబోయిన సారక్క మరణంలో కూడా సజీవ ఉదాహరణగా నిలిచారు. విప్లవాన్ని విజయవంతం చేయగల వర్గాలను, సమూహాలను తనలో సంలీనం చేసుకోవడం వల్ల ఆ ఉద్యమం విప్లవాత్మకంగా తయారైందా? లేక విప్లవ లక్ష్యం ఉన్న నిర్మాణంలో భాగం కావడం వల్ల ఆ సమూహాలే విప్లవకరంగా ఎదిగి తమ చారిత్రక పాత్ర పోషిస్తున్నాయా? అనేవి అవిభాజ్యమైనవి.

అందుకే ఇదొక సంక్లిష్టమైన పరివర్తనా క్రమం. దీని మీద సరళమైన ప్రశ్నలు సంధించి మేధో సంతృప్తి పొందవచ్చు. చాలా పెద్ద విషయాల దాకా పోనవసరం లేదు. కనీసం హరిభూషణ్, భారతిలాంటి వాళ్ల జీవితానుభవాన్ని మనం అర్థం చేసుకోగలమా? దానికి

వ్యవస్థ మౌలిక వైరుధ్యాలను అర్థం చేసుకున్నారు. దోపిడీకి గురవుతున్న వాళ్లందరినీ సమీకరించి పోరాటాల్లోకి నడిపించారు. హరిభూషణ్ లాంటి వేలాది మందిని తయారు చేస్తున్న విప్లవోద్యమం నుంచి ఆయననే ఒక ఉదాహరణగా పరిశీలించవచ్చు. ఇవాళ భారత విప్లవోద్యమంలో సగానికంటే ఎక్కువ మంది ఉన్న మహిళలకు ఒక నమూనాగా సారక్కను గుర్తించవచ్చు. కులం, ఆదివాసీ, మహిళ వంటి సాంఘీక అస్తిత్వాలు పుట్టుకతో వచ్చేవే కావచ్చు. కానీ వాటికి శాశ్వతత్వాన్ని ఆపాదించాల్సిన పని లేదు. అదే నిజమైతే ఇక వాటిని భరించాల్సిందే తప్ప ప్రశ్నించడానికి లేదు. కాకపోతే ధిక్కార చైతన్యంతో ఆత్మగౌరవంగా ప్రకటించుకోవచ్చు.

కానీ ఆదివాసీ నారాయణ, సారక్క తమ జీవితాచరణ ద్వారా ఒక అద్భుతమైన సిద్ధాంత సూత్రీకరణ చేస్తున్నారు. అదేమంటే అస్తిత్వాలు నిర్జీవమైనవీ, శిలాసదృశ్యమైనవీ, మార్పుకు అతీతమైనవీ కాదు. వాటిని మార్చవచ్చు. వాటిపట్ల విమర్శనాత్మక ఆచరణ ద్వారా ప్రగతి వ్యతిరేకమైన సంకెళ్ల నుంచి బైటికి రావచ్చని వాళ్లు తమ జీవితం ద్వారా నిరూపిస్తున్నారు. అసలు ఈ క్రమమే నచ్చని వాళ్లు ఏ ఆరోపణలైనా చేయవచ్చు. కానీ లోతైన వర్గపోరాట ఆచరణ వల్ల ఈ క్రమం సాధ్యమే అని వారు ఉదాహరణగా నిలిచారు. విప్లవోద్యమం ఈ పని చేయగలుగుతుందని వాళ్లు తమ సుదీర్ఘ జీవితం ద్వారా తేల్చి చెప్పారు. ఇతరులు వాళ్లను ఆదివాసులుగానే గుర్తించవచ్చు. కానీ వాళ్లు కార్మికవర్గ ప్రతినిధులయ్యారు.

ఈ దృక్పథం వల్లనే యాప నారాయణ హరిభూషణ్‌గా, జగన్‌గా ఎన్నెన్నో ప్రజా సమూహాలను కదిలించాడు. వాళ్ల పోరాటాలకు రాజకీయ సిద్ధాంత భూమికను కల్పించాడు. నిర్మాణ రూపాలను ఇచ్చాడు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కాలంలో ఆయన చేసిన ప్రకటనలు, చేసిన విశ్లేషణలు మావోయిస్టు అవగాహనలో ప్రామాణికమైనవి. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రాంతీయ ఉద్యమకారులతో, ప్రజాస్వామికవాదులతో, మేధావులతో ఆయన తీవ్ర నిర్బంధం మధ్యనే నిరంతర సంభాషణలో ఉన్నాడు. పాలక వర్గ దుర్మార్గాలపై అప్‌డేట్ ప్రకటనలు, విమర్శలు, పోరాటాలు సాగించాడు.

ఇవన్నీ ఆయన తన ఆదివాసీ అస్తిత్వానికి పరిమితమైతే చేయగలిగేవాడు కాదు. కార్మికవర్గంలో భాగంగా చేశాడు. కార్మికవర్గ పార్టీ నాయకుడిగా చేశాడు. తెలంగాణ ప్రభుత్వం 2017 డిసెంబర్‌లో ప్రపంచ తెలుగు మహా సభలు నిర్వహించినప్పుడు ఆయన రచయితలకు, భాషావేత్తలకు, సాంస్కృతిక కార్యకర్తలకు ఇచ్చిన పిలుపు మార్క్సిస్టుగా ఆయన విస్తృతికి నిదర్శనం.



ప్రజల కోసమే పని చేస్తాననీ కామ్రేడ్ హరిభూషణ్ అన్నతో చెప్పగానే చాలా సంతోషపడి సరే ఎలాగు వచ్చావు కదా! ఎన్ని కష్టాలు వచ్చినా గట్టిగా నిలబడాలే మరి అంటూ మన అమరుల ఆశయాల కోసం ఆఖరి వరకూ పోరాడుదామని చెప్పాడు. అప్పటికే తెలంగాణ చరిత్ర మీదా క్లాసులు నడుస్తున్నాయి. నాయకత్వ కామ్రేడ్స్‌తో పాటు పార్టీ, పీఎల్‌జీఏ సభ్యులందరికీ కా. లక్మ దాదానే క్లాసులు చెపుతున్నాడు. ఆ క్లాసులు వినడానికి నాకు అవకాశం ఇచ్చాడు. అప్పుడు తెలుగు కామ్రేడ్స్ కొంతమంది వున్నారు. కొంత మంది స్థానిక కామ్రేడ్స్ వున్నారు. అప్పుడు తెలుగులో చెపుతూ కోయలో అనువధించి చెప్పేవాడు. వాళ్లకి అర్థమయ్యే విధంగా చాలా ప్రాథమిక స్థాయిలో వారికి రాజకీయ శిక్షణనిచ్చేవాడు. చాలా మంది కామ్రేడ్స్ అనేక ప్రశ్నలు వేసేవారు. దానికి సమాధానం చాలా స్పష్టంగా చెప్పేవాడు. క్లాసులు చెప్పేటపుడు గానీ, క్యాడర్స్‌కి పనులను అప్పగించడంలో గాని చాలా చొరవ చేసేవాడు. అందరితో కలిసి సమిష్టి నాయకత్వాన్ని ప్రదర్శించేవాడు. కా. లక్మ దాదాతో క్యాడర్స్ అందరు వాళ్లకు వచ్చే సమస్యలపై, వారి అభిప్రాయాలను, భావాలను చాలా స్వేచ్ఛగా పంచుకునేవాళ్ళు. కా॥లక్మ దాదాతో క్యాడర్స్ నుండి మొదలుకొని నాయకత్వ కామ్రేడ్స్ వరకు మంచి సన్నిహిత్యాన్ని కలిగివుండేవారు. కామ్రేడ్ లక్మ దాదా తనతో పాటు పనిచేసే కామ్రేడ్స్‌కి గతితార్కిక వైఖరికి సంబంధించిన ఆత్మవిమర్శ, స్వయం విమర్శల దృష్టితో కూడిన వైఖరిని కల్పించేవాడు.

నేను వచ్చిన కొత్తలో అతనితో వారం రోజుల పాటు మాత్రమే వున్నాను. తర్వాత పార్టీ అవసరాలకు నన్ను వేరే ప్రాంతానికి వెళ్లి పనిచేయాలనీ, మన కామ్రేడ్స్ మిమ్ములను కలవడానికి ఆరాటపడుతున్నారనీ, రెండు రోజుల తర్వాత మళ్ళీ వచ్చి నిన్ను కలుస్తానని లక్మదాదా చెప్పాడు. కానీ పార్టీ నాకు ఇచ్చిన బాధ్యతల రీత్యా కామ్రేడ్ లక్మ దాదాని కలిసే అవకాశం 4 సంవత్సరాలకు దొరికింది. ఈ మధ్య కాలంలో తెలంగాణ ఉద్యమ పునారాభివృద్ధికి అతని కృషి ప్రధాన భూమిక పోషించిందని పార్టీ కూడా గుర్తించింది. ఈ సమయంలో అతని అమరత్వం తెలంగాణ ఉద్యమానికి, భారత విప్లవోద్యమానికి ఆదివాసీ సమూహం నుండి ఎదిగివచ్చిన ఒక కార్మికవర్గ నాయకున్ని కోల్పవడం తీరని నష్టం.

తెలంగాణలో వనరులను, భూములను సామ్రాజ్యవాదులకు, బహుళజాతి కార్పోరేట్ కంపెనీలకు టీఆర్ఎస్ ప్రభుత్వం దోచిపెడుతున్నది. భారి ప్రాజెక్టులు చేపట్టి ప్రజలను నిర్వాసితులను చేయడం, ఆదీవాసుల భూముల్లో హరితహారం పేరుతో భూములను గుంజుకోవడం, ప్రశ్నించిన మేధావులను, ప్రజా సంఘాలపైన క్రూరమైన నిర్బంధాన్ని అమలు చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సంఘటితపరుస్తూ, గతం కన్నా విప్లవోద్యమ

ఆవశ్యకత ఇప్పుడే మరింత పెరిగిందని పోరాటాల ద్వారానే మన హక్కులను సాధించుకోవాలని ప్రజలను, ప్రగతిశీల శక్తులను సంఘటితం చేసాడు. అలాంటి విప్లవ వీరున్ని అంతమొందించాలని తెలంగాణ ప్రభుత్వం, పోలీసు బలగాలు అతని పేరుతో ఎన్నో ఆపరేషన్లు చేసినా, పీఎల్‌జీఏ యోధులకు మార్గదర్శకత్వం వహిస్తూ ఎన్నో శత్రు దాడులను తిప్పికొట్టిన యంగ్ అండ్ డైనమిక్ లీడర్. ప్రతి సమస్య పట్ల ఎప్పటికప్పుడు సకాలంలో నిర్ణయాలు తీసుకొని సమస్య పరిష్కారానికై శ్రమించేవాడు. జీరగూడెం సాహసిక గెరిల్లా సైనిక చర్యలో పాల్గొని, దాన్ని విజయవంతం చేయడానికి యుద్ధ సామాగ్రిని, సైనిక అవసరాలకు ఇతర సామాన్లు తెప్పించి కృషి చేశాడు. ఇంకా చాలా మంది మన కామ్రేడ్స్ చెపుతుంటారు అనేక మిలటరీ క్యాంపులకు లక్మా దాదా నాయకత్వం వహించి యువ గెరిల్లాలకు ప్రోత్సాహాన్నందించేవాడని. తెలంగాణ ఇంటెలిజెన్స్ పోలీసులు ఎన్నో కోవర్ట్ ఆపరేషన్లు నిర్వహించిన వాటి నుండి తప్పించుకున్నాడు. సామ్రాజ్యవాదులు సృష్టించిన కరోనాతో కామ్రేడ్ లక్మా దాదా తనకున్న బ్రాంకైటీస్, బిపితో తీవ్ర అస్థవ్యస్థకు గురై 21 జూన్ నాడు 9 గంటలకు వందలాది మంది విప్లవకారుల మధ్య యుద్ధ భూమిలో తుదిశ్వాస విడిచాడు. వందలాది మంది ప్రజలు కన్నీటి వీడ్కోలు చెపుతూ తన అనారోగ్యానికి కారణమైన దోపిడీ పాలకవర్గాలపై కసి తీర్చుకుంటామని అతని అమరత్వం సాక్షిగా శపథం చేశారు.

అయితే మన కామ్రేడ్ లక్మా దాదా అమరత్వాన్ని మనం ఎలా అర్థం చేసుకోవాలి? ఖచ్చితంగా ఈ సామ్రాజ్యవాదులు, పెట్టుబడిదారులు అమలు చేస్తున్న ఉత్పత్తి విధానమే ఈ కరోనాకు కారణం. పోలీసుల నిర్బంధం వలనే నేడు విప్లవకారులు అనారోగ్య పరిస్థితుల్లో సైతం వైద్యానికి మందులు దొరకని పరిస్థితిని ఈ పోలీసు వ్యవస్థ కల్పిస్తున్నది. ప్రకృతిని, పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని నాశనం చేసే ఈ పెట్టుబడిదారీ విధానాన్ని పూర్తిగా నిర్మూలించి, సమిష్టి ఉత్పత్తి విధానాన్ని నెలకొల్పాలి. అందుకు సోషలిస్టు విప్లవానికై వర్గపోరాటాన్ని తీవ్రం చేయాల్సిన అవసరం ప్రజలపై వున్నది. మావోయిస్టు పార్టీని సమూలంగా నిర్మూలించడానికి శత్రు 'సమాధాన్'-'ప్రహార్' దాడులను తిప్పకొడుతూ, కరోనా మహమ్మారి నుండి జాగ్రత్తలతో ఆరోగ్య నియమాలు పాటిస్తూ, నష్టాలను తగ్గించుకుంటూ, ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేద్దాం. ఇదే మనందరం కామ్రేడ్ యాప నారాయణ (లక్మా, హరిభూషణ్)కు ఇచ్చే ఘనమైన నివాళి.

**జోహార్ కామ్రేడ్ యాప నారాయణ**

**కొనసాగిద్దాం యాప నారాయణ ఆశయాలను!**

**జూన్-2021**



వాళ్ల నాయకత్వంలో నిర్మాణమైన విప్లవోద్యమం మాత్రమే తెలుసు. ఈ మరణపు సన్నివేశంలో వాళ్లు నిర్మించిన పోరాటంలోంచి వాళ్ల మహాద్భుత వ్యక్తిత్వాలు తేజోవంతంగా పరిచయం అవుతున్నాయి. ఇప్పుడు హరిభూషణ్ 'అందరికీ' తెలిసిన మనిషి అయ్యాడు. మామూలుగా మృత్యువుతో ముగిసిపోవడం చూస్తాం. కానీ ఇక్కడ ఆరంభమైంది. ఇప్పుడు ఎవరైనా ఆయన గురించి మాట్లాడుకోవచ్చు. ఆయన నిర్మించిన విప్లవోద్యమాన్ని అంచనా వేయవచ్చు. ఆయనను రూపొందించిన వర్గపోరాటానికి ఉన్న శక్తిని పరీక్షించవచ్చు. కాల్పనికంగా చెప్పాలంటే ఇప్పుడాయన జానపద కథా నాయకుడు. శాస్త్రీయ పరిభాషలో చెప్పాలంటే అచ్చమైన విప్లవకారుడు. సరిగ్గా మన దేశంలో విప్లవం చేయగల సామాజిక, నైసర్గిక, చారిత్రక శక్తి ఉన్న పీడిత వర్గ, పీడిత అస్తిత్వ సమూహాల ప్రతినిధి ఆయన. హరిభూషణ్ కంటే సారక్కది మరింత మేలిమి ప్రాతినిధ్యం. ఇలాంటివాళ్ళు నిర్మిస్తున్న విప్లవోద్యమం సైనిక దాడులను సరే అనేక శిబిరాల నుంచి తాత్విక, సైద్ధాంతిక, రాజకీయ ప్రశ్నలను, ఆరోపణలను, విమర్శలను, సందేహాలను, సంభాషణలను, ఆదాన ప్రదానాలను అది అనుభవిస్తున్నది. అలాంటి భారత విప్లవోద్యమానికి హరిభూషణ్, సారక్క లాంటి వాళ్లు కదా నాయకులు అనే ఊహ చాలు. ఈ మరణపు విషాదంలో కూడా గొప్ప ఉత్తేజాన్ని ఇస్తుంది. వాటన్నిటినీ వీళ్లు ఎలా ఒడిపి పట్టుకున్నారు? ఎలా అర్థం చేసుకున్నారు? నిజంగానే మన చుట్టూ సంఘర్షణాభరితమైన మేథో ప్రపంచం ఉంది. అది అనేక విలువైన అన్వేషణలు సాగిస్తున్నది. చాలా సవాళ్లు విసురుతున్నది. దానికి హరిభూషణ్, సారక్క ముప్ఫై ఏళ్లుగా ఆచరణాత్మక పార్శ్వాన్ని జోడిస్తున్నారు. వైరుధ్యాలను విశ్లేషిస్తే పరిష్కారం కావని, ఆచరణలోకి దిగాల్సిందే అనే వాళ్ల ఎరుక మనల్ని తప్పక ఉద్వేగపరుస్తుంది. తమను తాము మార్చుకుంటూ లోకాన్ని మార్చగల శక్తి ఈ ఆదివాసులకు ఎలా వచ్చిందో తెలుసుకోవాల్సిందే. బహుశా ఇప్పటికీ ఒక మేథో ప్రశ్నను మరణానంతరం కూడా హరిభూషణ్, సారక్క ఎదుర్కోవాల్సి వస్తుందేమో. 'మీకు మీ ఆదివాసులను మార్చే శక్తి ఉన్నదేమోగాని ఈ వ్యవస్థను మార్చేశక్తి లేద'నే సవాలు వాళ్లకు ఎదురవుతుంది కావచ్చు.

హరిభూషణ్ నిర్మించిన ఉద్యమం తప్పక దీనికి సమాధానం చెప్పగలదు. నిజానికి ఆయన ఆదివాసీ జీవన మూలాల నుంచే చైతన్యవంతమయ్యాడు. సారక్క ఆదివాసీ గూడేల్లోని పితృస్వామ్యానికి వ్యతిరేకంగానే సమానత్వ కాంక్ష పొందింది. కానీ వాళ్లు వాటితో సహా ఈ

భాగస్వాములవుతున్న వారేనని అర్థమైన తర్వాత ప్రజలు తమను తాము విముక్తి చేసుకుంటారన్నది నిజమేనని అర్థమైంది.

అలాగే కొందరు మేథావులు, విప్లవ వ్యతిరేకులు మావోయిస్టు ఉద్యమంలో అగ్రకుల ఆధిపత్యం ఉన్నదని, కుల అణచివేత వివక్ష ఉన్నదని అంటున్న వారు, అగ్రకులస్తులే మావోయిస్టు ఉద్యమంలో నాయకత్వ స్థానంలోకి ఎదగరని, ఎదగనివ్వరని విమర్శిస్తున్న వారికి ఈ విషయం, నిజం తెలియదేమోనని అనిపించింది. మరో ఆశ్చర్యకరమైన విషయమేమంటే పురుషాధిక్య ప్రపంచంలో స్త్రీలు గడప దాటి రావడం చాలా కష్టమని అంటూ ఉద్యమాల్లో మహిళల భాగస్వామ్యం ఉండటం లేదన్నది మరో అభిప్రాయం. కానీ మేం చూసిన యాభై అరవై మందిలో సింహభాగం ఆదివాసీ అమ్మాయిలే. మహిళా గెరిల్లాలుగా పోరాటంలో ఉన్నారు. ఆలివ్ గ్రీన్ దుస్తుల్లో చేతిలో తుపాకీతో ఈ దేశ విముక్తికీ, నిజమైన అర్థంలో మహిళల విముక్తికోసం పోరాటం చేస్తున్నారు. తమవైన త్యాగాలతో ఎర్రముగ్గులేస్తున్నారు.”

ఈ సమాజం తయారుచేసుకున్న ఓ గొప్ప నాయకుడు హరిభూషణ్. కార్మికవర్గ నాయకత్వానికి అర్థం హరిభూషణ్. హరిభూషణ్, భారతక్క వంటి వేల మంది ప్రజా నాయకులను కోల్పోయినా ఉద్యమం ఇంకా సాగుతూనే ఉండటానికి ఇలాంటి నాయకుల త్యాగాలే, వాళ్లు నడిచిన బాటే కారణం.

**కామ్రేడ్ హరిభూషణ్ అమర్ రహే !**

## పాణి (విప్లవ రచయిత)

విషాదం కూడా రోమాంచితంగా ఉంటుందా? మామూలుగానైతే అంగీకరించలేం. కానీ అదీ అనుభవంలోకి వస్తుంది. అప్పుడే తెలుస్తుంది. విషాద రేఖకు కూడా ఒక మెరుపు అంచు ఉంటుందని. అదే దుఃఖం నుంచి తెప్పరిల్లే ఓదార్పు గీతమవుతుంది. అదే నడచి వచ్చిన దారిని రక్త కాంతులతో దేదీప్యమానం చేస్తుంది. తెరచాప వలె భవిష్యత్తులోకి లాక్కెళుతుంది.

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు యాప నారాయణ అలియాస్ హరిభూషణ్, ఇంద్రావతి ఏరియా కమిటీ నాయకురాలు సిద్దబోయిన సారక్క అలియాస్ భారతి కరోనా లక్షణాలతో మరణించారనే వార్త అనేక రకాల ఒత్తిడిని పేర్చింది. వాళ్లెన్నడూ చూడలేదు.



## కా. హరిభూషణ్ అమర్ రహే !

**– ఒక జర్నలిస్టు మిత్రుడు**

2015 ఆగస్టు నెలలో ఓ రోజు ఓ పిలుపు వచ్చింది. మావోయిస్టు పార్టీ నాయకులతో ఇంటర్వ్యూ ఉంటుంది వస్తావా అని. వెంటనే రెడీ అయిపోయిన. పిలుపు వచ్చిన రెండో రోజునుకుంటా బయలు దేరాము. నాతో పాటు మరో రెండు పత్రికలు, రెండు టీవీ ఛానల్స్ ప్రతినిధులకు కూడా పిలుపు అందింది. అందరం కలిసి బయలు దేరాం. ఇంటర్వ్యూ ఇచ్చేది తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి హరిభూషణ్ కావచ్చు అని మేమనుకున్నాం. అనుకున్నట్టే ఆయనే మాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఉత్కంఠభరితంగా సాగిన మా ప్రయాణం, హరిభూషణ్ ఇంటర్వ్యూలు.... అప్పుడే వరసకథనాలు ‘అవని న్యూస్’ లో పోస్ట్ చేశాం. మిగతా పత్రికలు, ఛానళ్ళు కూడా కథనాలు ఇచ్చాయి. అయితే అప్పుడు మాకిచ్చిన ఇంటర్వ్యూలో అనేక రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ విషయాలపై మంచి అవగాహనతో మాట్లాడిన, మా మీద అద్భుత ప్రభావం చూపిన హరిభూషణ్ కరోనాతో చనిపోయాడన్న వార్త మళ్ళీ ఆయనను నా కళ్ళ ముందు నిలబెట్టింది. మావోయిస్టు పార్టీలో కేంద్రకమిటీలో సభ్యుడుగా, తెలంగాణ రాష్ట్రానికి కార్యదర్శిగా ఎదిగిన ఓ ఆదివాసీ బిడ్డ మరణం ఆ పార్టీకే కాదు పీడిత వర్గానికే తీరని లోటు.

ఆయనను కలిసింది ఒక్కసారే కానీ ఇంటర్వ్యూకు వెళ్ళిన జర్మలిస్టులందరిపై చాలా ప్రభావం చూయించారు. ఆ రోజటి మా అనుభవాలను జర్నలిస్టు ఎస్. మల్లా రెడ్డి ‘అవని న్యూస్’ కోసం రాసిన కొంత భాగాన్ని మళ్లీ ఇక్కడ మీతో పంచుకుంటాను.

“జర్నలిస్టు మిత్రులమంతా... మావోయిస్టు పార్టీ ముఖ్యనేతలున్న టెంట్‌కు చేరుకోగానే అక్కడున్న ఇద్దరు ముగ్గురు మావోయిస్టు నేతలు, వారికి రక్షణగా ఉన్న ఇతర గెరిల్లాలు అందరూ లేచి నిలబడి మమ్ములను సాదరంగా టెంటులోకి ఆహ్వానించారు. పరిచయాలు, కుశల ప్రశ్నలు అయిన తర్వాత అప్పటి దాకా మాకున్న అనేక అనుమానాలు, అపోహలు పటాపంచలయ్యాయి. నక్సలైట్ నేతలంతా తమదైన పద్ధతిలో తమ సిద్ధాంత పదజాలంతో తాము చెప్పదలుచుకున్నది చెపుతూ పోతారని ఏవైనా అనుమానాలు, వివరణలు ఉంటే ఇస్తారని, మిగతా విషయాలను అనవసర విషయాలుగా భావిస్తారని విన్నాను, అనుకున్నాను.

కానీ నేనూహించిన దానికి పూర్తి భిన్నంగా వ్యవహరించారు. మావోయిస్టు పార్టీ తెలంగాణ కార్యదర్శి హరిభూషణ్ చాలా ఫ్రెండ్లీగా.. కూల్ గా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో ఏడాది

పాలన గురించి వివరించారు. ఇరు రాష్ట్రాల్లో పాలకులు ప్రజాప్రయోజనాలను పణంగా పెట్టి బహుళజాతి కంపెనీలకు అనుకూలంగా విధాన నిర్ణయాలను చేస్తూ ప్రజలను దగా చేశారని అనేక ఉదాహరణలతో సోదాహరణంగా వివరించారు.

ఆ తరువాత ఆయన తాను మా దగ్గరినుంచే నేర్చుకోవడానికి కుతూహలంగా ఉన్నట్లు చెప్పారు. ప్రపంచీకరణ, నగరీకరణ ప్రభావాలు, ప్రజల జీవితాలపై అవి చూపిస్తున్న దుష్ఫలితాలు ఏ విధంగా ఉన్నాయో, వాటిని ఎదుర్కోవడానికి ప్రజలుగా ఏం చేయాలో జర్నలిస్టులుగా మేం ఏం అనుకుంటున్నామో అడిగి తెలుసుకున్నారు. పౌరసమాజం కూడా ఏడాది పాలనపై ఏం అనుకుంటున్నదో, ఎలా ఆలోచిస్తున్నదో అడిగి తెలుసుకున్నారు.

చాలా సందర్భాల్లో తమదైన పరిధి, పరిమితిని వివరిస్తూ నిరంతరం బయటి ప్రపంచంలోని రచయితలు, మేధావుల నుంచి, పౌర సమాజాల నుంచి ఎల్లప్పుడు నేర్చుకోవడానికి ప్రయత్నిస్తుంటామని, ఆ విధంగానే తాము విషయ పరిజ్ఞాన పరంగా.. అప్ డేట్ కావడానికి ప్రయత్నిస్తామని సవినయంగా తెలిపారు. 'మేం చెబుతాం మీరు వినండి' అన్న పద్ధతిలో గాక, మేం తెలుసుకొనే దశలోనే ఉన్నాం, నిత్య విద్యార్థులుగానే ఉంటాం. ప్రజల నుంచి నేర్చుకుని ప్రజలకోసం పనిచేస్తామని చెప్పినప్పుడు మాకు నాయకత్వంపై ఎనలేని గౌరవం ఏర్పడింది.

బయటి ప్రపంచంలోని ప్రజాస్వామిక వాదులూ, మేధావులు, రచయితలు, హక్కుల సంఘాల నేతలు ఒక్కరేంటి సమస్తరంగాల్లో సామాజిక బాధ్యతగా అనేక రంగాల్లో పనిచేస్తున్న వారందరి యోగ క్షేమాలు, కుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకుంటున్న తీరు మమ్ములను కదిలించి వేసింది. బయటి ప్రపంచంలోని వారి గురించి మావోయిస్టు పార్టీ ఇంత సీరియస్ గా, కన్సర్న్ గా ఉంటుందని, ఉన్నదని అర్థమైన తర్వాత, కళ్లారా చూసిన తర్వాత ప్రజలను ప్రేమించే వాళ్లుగా, వారి కోసం ప్రాణాలు ఎందుకు త్యాగం చేశారో, చేస్తున్నారో అర్థమయ్యింది.

నిజంగా వారు మనల్ని గురించి పట్టించుకున్న, ప్రేమించిన దాంట్లో మనం నూరో వంతైనా ప్రజలకోసం పోరాటం చేస్తున్న వారి గురించి ఆలోచిస్తున్నామా? ఎందుకో అప్రయత్నంగానే కళ్లలో కన్నీళ్లు నిండాయి. ఎక్కడో గిల్టీ ఫీలింగ్ ఆ ఆలోచనా సుడిగుండంలోనే చాలా సేపు ఉద్యమకారులు చేస్తున్న త్యాగాలు, సమాజం పట్ల వారి నిబద్ధత, ప్రజల పట్ల ప్రేమలో, ఆవగింజంత అయినా బయటి ప్రపంచం నుంచి ఉన్నదా, ప్రజాస్వామిక ప్రేమికులుగా, విలువల ప్రేమికులుగా మనం మనదైన బాధ్యతను ఎంత మేరకు నిర్వర్తిస్తున్నాం ఇలా. అనేక ప్రశ్నలు,



జవాబు లేని, ఇవ్వలేని ప్రశ్నలు మనస్సంతా అతలా కుతలం నిశ్చలంగా ఉన్న తేనె తుట్టెను తట్టిన స్థితి.

ఇంటర్వ్యూ ముగిసింది. మధ్యాహ్నం ఉత్సహంగా ఉరకలేస్తూ వడి వడిగా పెద్ద పెద్ద అంగలేస్తూ ముఖ్యనేతలను చేరుకున్న మేం. దిగులుగా సాయంత్రం అయిదున్నర, ఆరు గంటల ప్రాంతంలో వీడ్కోలు తీసుకున్నాం. భారంగా అడుగులేస్తూ మేం విడిది చేసిన టెంటుకు చేరుకున్నాం.

ఇక్కడే మరో విషయం చెప్పుకోవాలి. ప్రజలు తమను తాము అనన్య త్యాగాలతో విముక్తి చేసుకుంటారని విప్లవకారులు చెబుతుంటారు. దాని అర్థం, దానిలోని అంతస్సారం మాకు మావోయిస్టు నాయకత్వాన్ని చూసిన తర్వాత తెలిసి వచ్చింది. ఏంటంటే మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి హరిభూషణ్, కేకేడబ్ల్యూ కార్యదర్శి దామోదర్ ఇద్దరూ ఆదివాసులే నని తెలిసి ఆశ్చర్యమేసింది. మొదట నమ్మలేకపోయాం.

విషయాలు తెలిసిన తర్వాత నమ్మక తప్పని పరిస్థితి. అయితే గిరిజనులు, ఆదివాసులు అనగానే ఏదో మైదాన ప్రాంతానికి చెందిన గిరిజనులు కాదు. అచ్చంగా నట్టడివి నివాసులైన కోయ, చెంచు ఆదివాసీ తెగలకు చెందిన ఇద్దరు మావోయిస్టు పార్టీ నాయకత్వ స్థానంలోకి ఎదిగి విప్లవోద్యమానికి నాయకత్వం వహిస్తున్నారంటే ఇంతకన్నా విప్లవానికి హామీ ఏం కావాలని మాలో ఓ మిత్రుడు అంటే నిజమేననిపించింది.

మరో నిజమేమంటే మాకు కనిపించిన యాభై అరవై మంది మావోయిస్టు గెరిల్లాల్లో అత్యధికులు ఆదివాసీలే. మొత్తం అరవై మందిలో ముగ్గురు నలుగురు మాత్రమే మైదాన ప్రాంతం నుంచి కొత్తగా దళాల్లోకి వచ్చిన వారు కనిపించారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇవ్వాళ దండకారణ్యంలో ఆదివాసులు తమ విముక్తి కోసం వారు పోరాటం చేస్తున్నారు. ఈ సందర్భంగానే ఎప్పుడో ఎవరో అన్న మాట గుర్తుకు వస్తున్నది. ఎవరో మేధావి పోలీసులు-మావోయిస్టుల మధ్య ఆదివాసులు నలిగిపోతున్నారని అన్నారట. ఆ మాట విన్న తర్వాత ఓ ఆదివాసీ అన్నాడట. పోలీసులు-మావోయిస్టుల మధ్య ఆదివాసులు నలిగిపోవడమేమిటి? మేమంతా మావోయిస్టులమే కదా అని సరిగ్గా ఇదే పరిస్థితి కనిపించింది. దండకారణ్యంలో చిన్న పిల్లలు మొదలు పండు ముసలి అయిన వృద్ధురాలి దాకా అందరూ మావోయిస్టులే. ఉద్యమంలో అందరూ ఏదో రూపంలో ఏదో స్థాయిలో విప్లవోద్యమంలో